704

Reg. No. 757

అభినవసరస్వతి

[మాసపత్రిక]

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జనపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరు.

సంపుటము 33	1942 సం॥ మార్చి నెల 15వ తేది	సంచిక 12

విషయములు.

౧. భారతవర్షసంగ్రహచారిత్రము
౨. కవిత
3. గురుచరిత్రము [45-50 పుటలు] సంపాదకుఁడు

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	10 0 0	చందాదారులకు	రు 3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Guntur by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

రాజపోషకులు.

శ్రీమంతు, రాణి ఆదిలక్ష్మీదేవమ్మ బహాదరుగారు,
గద్వాలసంస్థానము.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు, అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వాములవారు, పుష్పగిరి

౨ తంగెడ నరసింహారావుగారు, కరణము, మోర్జంపాడు.

౩ ఆర్. రామారెడ్డిగారు, దైవముదిన్నె.

౪ రాజా సురభి వెంకటరత్నాంబ బహాదరుగారు, రాణి, ఆఫ్ జటప్రోలు, కొల్లాపురము.

౫ శ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి.

౬ రాజా రఘునందనసింగుగారు, నెల్లుట్ల.

౭ శ్రీ శ్రీ జగద్గురు సచ్చిదానందాభినవశంకర భారతీస్వాములవారు, హంపి.

౮ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురము.

౯ రామచంద్రారెడ్డి దేశముఖుగారు, ఇనుమూరు.

పోషకులు.

౧ జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు.

౨ రాజా కందుకూరు బాలసూర్యప్రసాదరావు బహద్దరు జమీందారుగారు - దేవిడి

౩ కాంద్రి వెంకటకృష్ణారెడ్డి దేశముఖుగారు, బసవాపురము.

అభినవసరస్వతి

సంపుటము 33 | వృష సం॥ ఫాల్గునమాసము 1942 మార్చి 15 తేది | సంచిక ౧౨

భారతవర్షసంగ్రహచారిత్రము

ఇది జగద్గురు శ్రీ కల్యాణానందభారతీస్వాములవారిచే వైదేశికులు తెలియక కొంతయుఁ దెలిసియు దురూహతోఁ గొంతయు వ్రాసినవానిలోఁగల లోపములను జూపుచు వ్రాయఁబడిన గ్రంథము. భారతీయులకు, అందును సనాతనధర్మపరులకుఁ జాల నుపయోగించును. కావున నీసంగ్రహచరిత్రలోని సంగ్రహమైనను నస్మత్పత్రికాపాఠకులకుఁ దెలియఁబఱచు టావశ్యకమని యధఃప్రకటీక్రియమాణము.

...భారతవర్ష చారిత్రాన్వేషణ మొక మహాకార్యముగాఁ దలంచఁబడి యించుమించు నూటముప్పదివత్సరములనుండి పలువురు...పాశ్చాత్యమహాశయులచేతను వారల సర్వవిధంబుల ననుకరిం...చు ప్రాచ్యమహాశయులచేతను రచింపఁబడిన గ్రంథము లిక్కాలమునఁ బలుభాషలలో నృత్యము సల్పుచుండునది యెల్లరు నెఱింగినవిషయమే...తద్విరుద్ధముగ...ప్రతిపాదింపఁబడినది యెంతవాస్తవమైనను నవాస్తవముగఁ దలంపఁబడునంతటి దుర్దశ దట్టమగునపార్థములు లోకమునఁ బొదుకొనియున్నవి...

రచించినవార లందఱును జేకొనిన యాధారము లెవ్వియన యవనదేశీయుఁడగు మెగస్తనసు చైనాదేశీయులగు ఫాహియాన్ హుయాన్‌సింగులు ... వినోదమునకై వ్రాసిన విశేషములు, అశోకుని శాసనములు, కొందఱురాజుల నాణెములు, రూపుమాసిన తొలుపుడుగుహలు, అక్షరములు తెలియని యితరశాసనములు,...బావులు తీయునపుడు దొరకిన ప్రాఁతపెంకులు, ఎముకలు, బైబిలునందలి గాథలు. వీనిని ప్రాధాన్యముగాఁ జేకొని...వాయు విష్ణు బ్రహ్మాండ మత్స్యపురాణంబులందలి పదిపదునైను శ్లోకములకుఁ దమ యిచ్చవచ్చిన యభిప్రాయములను బ్రదర్శింపుచు...చరిత్రమను పేర...ప్రకటించిగని చెప్పుటకు విచారము...ఇందులకు వార లుపపాదించు కారణము లేవన?... ఆర్యావర్తమున...పౌరాణికగాథలు నతిశయోక్తులుఁ గవికల్పనలు మెండుగ నుండుటచేఁ జరిత్రాంశము లేవియు దొరకకపోవుటం జేసి పైవిషయములఁ బ్రధానములుగఁ జేసికొనవలసివచ్చెనని, పై యుపకరణములతోఁ దృప్తిఁజెందిన సయుక్తికముగఁ దోఁచుఁగాని వీనికిఁ బౌరాణికశ్లోకముల జోడించు...టయు నెందులకో?...ఏతీరునఁ బురాణములందుఁ బదిశ్లోకము లుపాదేయములై చరిత్రను బోధింపుచున్నవో యాతీరునఁ బురాణము లన్నియు...బోధింపుచున్నవను మహాశయము వీరల కెందులకుఁ బొడకట్టలేదో?

...చరిత్రములే పురాణములను నామమున భరతవర్షము నలంకరించియున్నవి... చరిత్ర గ్రంథరూపమున మాత్రమే కాక...ఆచార...వ్యవహారరూపముగను మతరూపముగను, వేయేల! ప్రతిపురుషుని మాటలు చేష్టలు లోనగువానిరూపముగ నార్యా

వర్తమున...మూర్తీభవించియుండ వీని నన్నిటిని...సరకుగొనక మెగస్తనీసు ఫాహియాను హుయాన్‌సింగుల...ప్రమాణముగఁ జేకొని...చారిత...లేదనియు నున్నది...ముసలమ్మకథలనియుఁ జెప్పఁజూచుట కడు సాహసము. చరిత్ర...కు మన్వాది ధర్మశాస్త్రములు నాపస్తంబాది...సూత్రములు శైవాద్యాగమములు లోనుగాఁగల గ్రంథములు వేవిధములఁ దోడ్పడుచున్నవి...అవ్వానిఁ దిలకింపకయో తిలకించిన నరముగాకయో యథార్థమైన విశ్వాసములేమినో...పరిగణింపక పెంకులు నెముకలు...బొగ్గులు లోనుగాఁగల పదార్థముల విశ్వసింప నారంభించిరి...వీరలబుద్ధి వికసింపకుండుటకు భూతమువలె నడ్డుపడుచున్నది బైబిలుగాథ...మానవ...సృష్టికిఁ బ్రారంభము సుమా రాఱువేల సం॥లక్రిందననియు నందు నాలుగువేల వత్సరములకు లోపుననే ప్రళయము సంభవించి మరల మానవకోటి మొలకలెత్తెననియు రచింపఁబడిన గాథలు...మున్ముందు పర్వతముల ట్లగుపడుచుండ నంతకుఁ బూర్వము భారతవర్షము మహోన్నతదశయం దున్నదను విషయముగాని బైబిలుచెప్పిన ప్రళయకాలమున భారతభూమియందు మహనీయులు వేలకొలఁది మూర్తీభవించియుండిరను విషయముగాని వీరల బుద్ధికుపహారమున నింకను జొరకున్నది...అట్టి సంకుచితబుద్ధులకు...వేయి ప్రమాణముల...యుక్తులఁజూపినను...ఋగ్వేదాదులు క్రీ. పూ. 2000, 1400 మధ్య...రచింపఁబడినవనియు నంతకుఁ బూర్వము భారతవర్షమున మనుజులే లేరనియు నొకవేళ నుండిన వారలు కోయ గదబ యెఱుకల గొల్ల లోనుగాఁగల పశుప్రాయులనియు నాక్సను నది పుట్టిన స్థలమం దాదాము మొదలు క్రమముగ నభివృద్ధిఁజెందిన మనుజులు కొందఱు...నీగ్రో...మంగోలియాజాతివారు కొందఱుఁ దమ స్థానమునఁ దిండిలేమి భారతవర్షమున, క్రీ.పూ. 2000 సం॥ల నుండి చేరి యభివృద్ధిఁజెందిరనియు నిచ్చవచ్చిన ట్లుపపాదించిన విషయంబుల...మార్చుకొనుటకు సిద్ధపడరు...మెగస్తనీసు ఫాహియానుల కాకవీక్షణము సృష్ట్యాదిచరిత్రము వ్రాయ...సమగ్రమగునని తలంచుటయు...నమ్ముటయు... నవివేకవిలసితములు...

ఆధునిక...లు భారతవర్ష చారిత్రమును రచించుటలో...పూర్వకాల మంతయు వేదయుగముఁ బురాణయుగము నితిహాసయుగము బౌద్ధయుగము యుక్తియుగము నను హాస్యాస్పదంబులగు శకంబులుగ విభజింపఁబడి యథేచ్ఛముగ వర్ణింపఁబడినది...పరిపాలకుల శకముల గుర్తెఱింగి...రచించుట చరిత్రనిర్మాణ మనం బడును...మర్యాద పాటించి...రచించిన నిర్మాతకు దేశమునకు...గౌరవము...చరిత్రమర్యాద నతిక్రమింపకుండ...కలియుగము మొదలు మహమ్మదీయపరిపాలనవఱకు సుమారు నాలుగువేల సం॥ల...చారిత్రము దిఙ్మాత్ర...ముగ...నిరూపించుచున్నారము...

కలియుగ ప్రారంభమున...భారతవర్ష సామ్రాజ్యమునకు...పరీక్షిన్మహారాజు పరిపాలనము...పరీక్షిన్మహారాజుకాలమునుండియుఁ జరిత్రమునకు వలయు పరికరములు పెక్కులు గలవు. అవి యన్నియు నటుండ నాధునికులకు విశ్వాసపాత్రమగు శాసన మొకొక్కటిం డు...ండుటచే నద్దానిమూలమున నీకాలపు టతిశయమును బ్రదర్శింపుచున్నారము.

...యుధిష్ఠిరశకే...ఏకోన నవతివత్సరే...శ్రీ జనమేజయభూపః...సింహాసనసః...వృకోదరక్షేత్రత్య మునిబృందమఠస్య గరుడవాహనతీర్థ శ్రీమచ్ఛిష్య కైకయనాథైరారాధిత సీతారామపూజార్థం కృత భూదానసాధన, మస్మత్ప్రపితామహ యుధిష్ఠిరాధిష్ఠిత మునిబృంద...క్షేత్రం...జలధారాపూర్వకం యతిహస్తే దత్తవాన్...

ఈశాసనము...జనమేజయమహారాజుచేఁ జేయఁబడిన భూదానమును బ్రకటింపుచున్నది...జనమేజయుఁడను మహారాజు భారతయుద్ధసమాప్తియందు భారతవర్షసామ్రాజ్యమునకుఁ బట్టభద్రుండైన యుధిష్ఠిరుని మునిమనుమఁడు. పరీక్షిన్మహారాజు పుత్రుండు. భారతయుద్ధమున మహాయశము గాంచి వీరస్వర్గముఁ జెందిన యభిమన్యుని పౌత్రుండు. ఇట్టి జనమేజయుఁడు యుధిష్ఠిర జయోదయమునకు నెనుబది తొమ్మిదవ వత్సరమున భారతవర్షమున నఖండసామ్రాజ్యము ననుభవింపుచున్నటుల నీశాసనము వేనోళ్ళఁ జాటుచున్నది...యుధిష్ఠిరుని జయము పరీక్షిన్మహారాజు పట్టాభిషేకమునకు **37** వత్సరములకుఁ బూర్వమనియు నట్టి పరీక్షిన్మహారాజు పట్టాభిషేకము కలి యొకటవ...వత్సరమున ననియు...భారతాదిగ్రంథముల...ప్రమాణములవలనఁ దెలియవచ్చుచున్నది. ఇట్టివిషయమునఁ బాశ్చాత్యమందబుద్ధులకును వారల ననుకరించు నస్మద్దేశీయ జడబుద్ధులకును గల సంశయాసంభవవిపరీతభావనల నివృత్తిఁ జేయు నీశాసనము ముపయోగమును గనుచున్నది...

కలియుగప్రవేశము శ్రీకృష్ణనిర్యాణదివసము...శ్రీకృష్ణనిర్యాణమునకు 36 వత్సరములకుఁ బూర్వము...భీష్మాచార్యులు నిర్యాణముఁ జెందె...నిర్యాణమునకు నలువది రోజులకుఁ బూర్వము యుధిష్ఠిరుని పట్టాభిషేక...ము. అంతకుఁ గొలఁదిరోజులకు ముందు భారతసంగ్రామము పరఁగెనను విషయము భారతవర్షమున నున్న గ్రంథరాజము లన్నియు నైకకంఠ్యముగ వక్కాణించుట యటుండ భారతవర్షమున నాఁటంగోలె నేఁటివఱకును బరంపరాగత...సకలజనులు సకలవ్యవహారములు సకలసంప్రదాయములు నైకకంఠ్యముగ నిన్న మొన్న భారతయుద్ధము జరగెనాయనునంతటి జ్ఞప్తితో సాక్ష్యము నిచ్చుచుండ నట్టియుద్ధము జరుగనే లేదనియు నొకవేళ జరిగిన నయ్యది యెవ్వరో యిద్దఱుముగ్గురు రాజులు దాయభాగమునకై మండబయలునఁ బోరాడిన పోరాటము గావచ్చుననియు నయ్యది పనిలేని కవులచే నింతగ నుత్ప్రేక్షింపబడెననియు నాధునికులు...యోజనలఁ జేసి యపహాసపాత్రములగు వృత్తాంతములఁ జిత్రించిన విషయ మొక వింత యేరికిఁ గాదు!...మన యభాగ్యవశమున నీనడుమ ప్రజ్వరిల్లి...న యైరోపా మహాసంగ్రామము గొంతవఱకు భారతయుద్ధతత్త్వమును...వెల్లడిఁ జేయుటచే...కవికల్పనోత్ప్రేక్షితము గాక...మహాసంగ్రామమని యెల్లరుఁ దెలిసికొనఁగల కాలము సంప్రాప్తమయ్యె...

...హస్తినాపురము రాజధానిగఁ గల్గిన కౌరవవంశమువార లక్కాలమున నఖండసామ్రాజ్యమును బడసియుండిరి. తదితరరాష్ట్రములవారలు వారల యాధిక్యము నంగీకరించి తమదేశముల...పరిపాలించుకొనెడివారలు. పరిపాలకు లందఱును శ్రుతిస్మృతిధర్మబద్ధు...లే యని చెప్పవచ్చును...ధనుర్వేదమును బుష్కలముగ నభ్య

సించుట యటుండ శ్రుతిస్మృతికోవిదులై వైదికధర్మమును బుష్కలముగ నాచరించు క్షత్రియులుగ నతిశయిల్లుచుండువారలు...విద్యాపీఠము లన నొప్పు బ్రాహ్మణుల యనుమతి ప్రధానముగాఁ గల్గి...సర్వవిధంబులఁ బరిపాలనఁజేయుచుండెడివారలు...

...అయ్యది...భారతయుద్ధమునకుఁ బూర్వము...రాజుల పరిపాలనాసారము...ఇట్లు...చరించి తమ చారిత్రముల శాశ్వతముఁజేసికొన నయ్యవి...గ్రంథంబుల యశము గాంచె. అట్టి పురాణాది గ్రంథము లన్నియుఁ గవికల్పితములని యుపహసించుటకంటె నవివేకము గాన్పింపదు...

కలియుగప్రారంభము మొదలు...1050 సం॥లు భారతవర్షమంతయు హస్తినాపురము రాజధానిగాఁ గల్గిన కౌరవవంశమువారిచేతనే పరిపాలనము చేయఁబడెను...పరీక్షిత్తు మొదలు క్షేమకునివఱకును గల యిరువదియొనమండ్రురాజు లప్రతిహతంబుగ నీ 1050 సం॥లును బరిపాలనముఁజేసిరని చెప్పుట కించుకేనియు సంశయము లేదు. క్షేమకునితోఁ గౌరవవంశ మంతరించినట్లు స్పష్టముగఁ దెలియవచ్చుచున్నది.

శ్లో॥ బ్రహ్మక్షత్రస్య యో యోని ర్వంశో దేవర్షి సత్కృతః
క్షేమకం ప్రాప్య రాజానం సంస్థానం ప్రాప్స్యతే కలౌ.

...పరీక్షిన్మహారాజు యథోచితవిధి రాజ్యమును బాలించి యంత్యమున బ్రాహ్మణశాపహతుఁడై...శుకబ్రహ్మర్షి వలన భాగవతశ్రవణముఁ జేసినట్లు...పిమ్మట నాతని కుమారుఁడు జనమేజయుఁ...డు సర్పయాగమును మ్లేచ్ఛయాగమును నశ్వమేధమును జేసినట్లును నశ్వమేధమున...బ్రహ్మహత్యగావించుటచే నాతని యొడలెల్ల...శ్వేతకుష్ఠము వ్యాపింప...వ్యాసు లాతనికి...తత్పరిహారముకొఱకు భారతశ్రవణముఁ జేయ...శాసింప వైశంపాయనమహర్షి వలన...శ్రవణముఁజేసినట్లును దెలియవచ్చెడిని. జనమేజయునకు నైదుగురు పుత్రులు. అందు శతానీకుఁడు పట్టభద్రుఁడై...విరక్తిఁజెంది శౌనకోపదేశమున జ్ఞానప్రావీణ్యముఁ జెందె...శతానీకుని కుమారుఁ డశ్వమేధదత్తుఁడు. వానికుమారుఁ డధిసీమకృష్ణుఁడు. తదనంతరము నిచక్షుఁడు. నిచక్షుని కాలమున హస్తినాపురము గంగాప్రవాహముచే ముంచివేయఁబడఁగాఁ గౌశాంబీపురమున నీతఁడు పాలనముఁజేసెను. నిచక్షుని యనంతర మతని పుత్రుం డుష్ణుండు నుష్ణుని యనంతరము చిత్రరథుఁడు తదనంతరము శుచిరథుఁడు తదనంతరము వృష్ణిమంతుఁడు తదనంతరము సుషేణుఁడు తదనంతరము సునీథుఁడు సునీథుని యనంతరము నృపచక్షువు తదనంతరము సుఖబలుఁడు తదనంతరము పారిప్లవుఁడు తదనంతరము సునయుఁడు వానియనంతరము మేధావి మేధావివలన రిపుంజయుఁడు వానివలన నుర్వుఁడు...తిగ్మ్రుఁడు...బృహద్రథుఁడు...వసుదాసుఁడు...రెండవ శతానీకుఁడు...ఉదయనుఁడు...విహీనరుఁడు...దండపాణి...నిమిత్తుఁడు ...క్షేమకుఁడు గ్రమముగ భారతవర్షము నేలిరి. క్షేమకునితో హస్తినాపురసామ్రాజ్య మస్తమించినది...

...కలియుగారంభమున మగధరాజ్యమున సోమాపి...పట్టభద్రుండయ్యె. వాని యనంతరమునఁ గ్రమముగ శ్రుతశ్రవుఁడు, అయుతాయువు నిరమిత్రుఁడు సుక్షత్రుఁడు

బృహత్కర్మ సేనాజిత్తు శ్రుతంజయుఁడు విప్రుఁడు శుచి క్షేముఁడు సువ్రతుఁడు ధర్మ్ముఁడు సుశ్రవుఁడు దృఢసేనుఁడు సుబలుఁడు సునీతుఁడు సత్యజిత్తు విశ్వజిత్తు రిపుంజయుఁడు, అను బృహద్రథవంశమువారిచే నేడెనిమిదివందల సం॥లు పాలనము సేయఁబడెను...

...కలియుగ ప్రారంభమున ముగ్వురురాజులుమాత్రము పేర్కొనఁబడిరి. వారలు హస్తినాపురమున నఖండరాజ్యమునకుఁ బట్టభద్రుండైన పరీక్షిత్తు నతనియాధిపత్యమునకు లోఁబడిన సోమాపియను మగధరాజు బృహత్క్షణుఁడను నిక్ష్వాకువంశపురాజు. వారి ముగ్వురలోఁ బరీక్షిత్తువంశము కలి 1050 తోను సోమాపివంశము సుమారేడెనిమిది వందల వత్సరములలోను నిక్ష్వాకువంశము సుమారు పండ్రెండువందల వత్సరములలోను నంతరించినట్లు తెలియవచ్చుచున్నది. అందుఁ గౌరవ వంశ మఖండసామ్రాజ్యము ననుభవించిన కాలమున...ఆర్యావర్త మనాదిగా ననుభవించెడు పంచాయతిపరిపాలన మిసుమంతయుఁ గట్టుబాటులు సెడకుండ నుంటచేతను బ్రాహ్మణులు విద్యాబుద్ధులతో నొప్పియుండుటచేతను...వైశ్యులు వైదికాచారప్రచ్యుతిఁ జెందినను కృషివాణిజ్య గోరక్షణాదికంబుల...నెఱపుచుండుటచేతను భారతవర్షీయు లందఱును సత్యదయా శౌచంబులే ప్రధానముగాఁగలవారగుటచేతను దేశమంతయు...శాంతతఁజెంది యఖండ మగు నైహికసుఖంబున మునిఁగియుండె...యజ్ఞయాగంబులు దేవతారాధనములు... మూర్తీభవించియుండె...ఇట్లు...దేశ మభివృద్ధినొందుటలో...సుమారు కలి 800 సం॥ల ప్రాంతమున మగధదేశమును బార్హద్రథవంశజులలో...రిపుంజయుఁడు పాలనముఁ జేయుచుండ నాతని యమాత్యుఁడు...శునకుఁడు చంపి తన పుత్రుండగు ప్రద్యోతను... మగధరాజ్యమునకుఁ బట్టభద్రునిఁ గావించె. ఇట్టిదుర్మార్గము...కలిప్రాబల్యసూచకమని బుధులు వర్ణింపుచున్నారలు. ఇట్టికృత్యముచే నుత్తమక్షత్రియపరిపాలనము...నశించి సాంకర్యప్రభుత్వమున కవకాశమిచ్చె...ప్రద్యోతనుఁడుఁ బాలకుఁడు విశాఖాయూపుఁడు నజకుఁడు నందివర్ధనుఁడు నైదుగురుప్రద్యోతనవంశజులు మగధరాజ్యము నేలిరి. హస్తినాపురమున రాజులు పరిపాలనముఁజేయుచున్నను నిట్టిదుర్ణయమునకుఁ బ్రద్యోత నాదుల శిక్షింపఁదగినంత సామర్థ్యము లేనివారలని యూహింపవలసియున్నది. ఆతీరు ననే యిక్ష్వాకువంశమునందును సమర్థులు లేకైరి...ప్రద్యోతనవంశజుల...గీటడంచి శిశునాగుఁడు...రాజ్యము నాక్రమించెను...కాకవర్ణుఁడు...క్షేమధర్ముఁడు...క్షత్రౌజుఁడు...విధిసారుఁడు...అజాతశత్రువు...దర్భకుఁడు...ఉదయి...క్రమముగా...కలి 1050 వఱకుఁ బాలనముగావింప నత్తఱి నందివర్ధనుఁడు మగధసామ్రాజ్యమునఁ బట్టభద్రుండయ్యె...

...శైశునాగవంశము మహానందితో నంతరించె. ఇట్లు మగధరాజ్యమును గలి 1135...వఱకును నిరువది బార్హద్రథులును నైదుగురు ప్రద్యోతులును బది శైశునాగులును బాలనము గావించిరి...శైశునాగులలో నుదయి...గంగ దక్షిణతీరమునఁ గుసుమయను పురమును నిర్మించెను...కలి 1135...వఱకును నయోధ్యాపురమున బృహత్క్షణుఁడు, ఉరుయక్షుఁడు వత్సవ్యూహుఁడు ప్రతివ్యోముఁడు దివాకరుఁడు సహ

దేవుఁడు బృహదశ్వుఁడు భానురథుఁడు ప్రతీతాశ్వుఁడు సుప్రతీకుఁడు మరుదేవుఁడు సునక్షత్రుఁడు కిన్నరుఁడు నంతరిక్షుఁడు సుపర్ణుఁడు నమిత్రజిత్తు బృహద్భ్రాజుఁడు ధర్మి కృతంజయుఁడు రణంజయుఁడు సంజయుఁడు శాక్యుఁడు శుద్ధోదనుఁడు సింహుఁడు రాహులుఁడు ప్రసేనజిత్తు క్షుద్రకుఁడు కుందకుఁడు సురథుఁడు సుమిత్రుఁడు-అను వారలు క్రమముగాఁ బాలనము గావించిరి. కలిప్రారంభమునుండి యయోధ్య నేలినవా రంత...యశమును బడయకపోయినను...బుద్ధుఁడను నపరనామధేయమున...శాక్య సింహుఁ...డు...కలిపురుషునికి సేనానాయకుఁడుగ వర్తించి యార్యావర్తము నంతయు వైదికధర్మేతరముగ మార్చిన మహాపురుషుఁడు వెలువడుటచే రాజ్య మెక్కుడు గణనీయమై యున్నది. ఈబుద్ధుఁడు కలి 1046...వత్సరమునఁ గాలగతిఁజెందినట్లు నిశ్చయింపనగును. ఈతని యనంతరము 1050...వత్సరమునుండి కలి ప్రాబల్యముఁ జెందెనని పురాణములు పల్కుచున్నవి.

శ్లో॥ మాయామోహస్వరూపోసౌ శుద్ధోదనసుతోఽభవత్,
మోహయామాస దైత్యాంస్తాన్, త్యాజితా వేదధర్మతః,
తేచ బౌద్ధా బభూవుర్హి, తేభ్యోఽన్యే వేదవర్జితాః,

ఇఁక నీ కలి 1050...వత్సరమునుండియే...మార్పులు ప్రారంభమయ్యె.

1135 వత్సరముతో నిక్ష్వాకువంశ మంతరించె...

శ్లో॥ ఇక్ష్వాకూణా మయం వంశ స్సుమిత్రాంతో భవిష్యతి
యతస్తం ప్రాప్య రాజానం సంస్థాం ప్రాప్స్యతివై కలౌ.

ఇట్లు కలి 1135...తో హస్తినాపురమునను నయోధ్యాపురమునను గౌరవైక్ష్వాకు వంశము లంతరించుట యటుండ మగధరాజ్యమునను క్షత్రియవంశము లంతరించి శూద్ర ప్రభుత్వముక్రింద భారతవర్షము చేరెను...క్రొత్తస్థితిగతులకుఁ బాల్పడ నారంభించె... వీరితో సమకాలికులుగ నిరువదియైదుగురు పాంచాలురు నిరువదినలుగురు కాలకులు నిరువదినలుగురు హైహయులు ముప్పదియిద్దఱు కలింగులు నిరువదియైదుగురు శకులు ముప్పదియాఱుగురు కురవులు నిరువదియైనమండ్రు మైథిలులు నిరువదిముగ్గురు శూరసేనులు నిరువది వీతిహోత్రులు...రాజ్యములఁ బరిపాలింపుచు వచ్చిరి. ఇంతలో మగధ రాజ్యము నేలిన శైశునాగులలోఁ గడపటివాఁడగు మహానందివలన శూద్రస్త్రీయందు జనించిన మహాపద్ముఁడు విజృంభించి యించుమించుగాఁ గలి 1200...లోపున సకల రాజకులములను నిర్మూలముగావించి భారతవర్షమున నఖండసామ్రాజ్యము వడసెను.

కలి 1135... మొదలు.

...మహానందికి శూద్రస్త్రీయందు జనించిన మహాపద్ముఁ డంత మహాసామ్రాజ్యమును బడయుటకుఁ గల కారణ మెట్టులగ్గెనని యోజింపవచ్చుఁ గాన నద్దానిఁ గొంతవఱకు నిరూపించుచున్నారము. కలియుగారంభంబున నష్టాదశవర్ణంబులును దమ నియతధర్మంబులఁ బ్రవర్తింపఁజేయఁబడి సవర్ణవివాహంబులే శాసింపఁబడినను...క్షత్రి

యులు శూద్రస్త్రీలను వివాహముఁ జేసికొనుట కలుగుచుండె. క్షత్రియులకు శూద్రస్త్రీలయందు జనించినవారలకుఁ బురుషవీర్యానుగత క్షాత్రము సంక్రమించుట సహజమగుటచే నట్టి క్షాత్రగుణోపేతులగు వీరలకు సేనాధిపత్య రక్షకభటాధిపత్యములు నీయంబడుచుండెడివి. రాజునకు జనించినవార లుత్తమపదవుల నందుట లోకమర్యాదానుగుణంబ. అట్టికారణముచే...మహాపద్మునకు మగధరాజ్యసేనానాయకత్వ మొసంగఁబడెను ... సేనానాయకుఁ డెట్టిసాహసముఁ జేయఁదలంచినను సుకరంబు. మహాపద్ముఁడు...మహాపరాక్రమశాలి. ఈతనిఁ బురాణములు పరశురామతుల్యునిగ వర్ణించినవి.

మహానందిన స్సుత శ్శూద్రాగర్భోద్భవోఽతిలుబ్ధోఽతిబలో మహాపద్మనామా పరశురామఇవాపరో ఖిలక్షత్రాంతకారీ.

శ్లో॥ మహానందిసుత శ్చాపి శూద్రాయాః కాలసంవృతః
ఉత్పత్స్యతే మహాపద్మ స్సర్వక్షత్రాంతకృ న్నృపః
తతఃప్రభృతి రాజానో భవిష్యా శ్శూద్రయోనయః
ఏకరాట్స మహాపద్మ ఏకచ్ఛత్రో భవిష్యతి.

మహాపద్ముని...పాలనముతో...విశేష మొక్కండు బయలువెడలె...రాష్ట్రములు సుపరాష్ట్రములు నన్నియు శూద్రులచేఁ బరిపాలనముచేయఁబడుట ప్రారంభమాయెను...క్షత్రియజాతి నిర్మూలముగాఁ బాలనాతంత్రము నడపుటకు క్షాత్రయుక్తులగు శూద్రులు దక్క వేఱొక రర్హులు కానేరరని యాకాలపు బుధులు...వారలయందునిచి...కార్యంబుల నిర్వర్తించుకొనఁదలంచిరి...ప్రభువులకుఁ దోడ్పడుట...తమ బాధ్యతయని...రాజ్యాంగతంత్రమును ... నిర్వహింపసమకట్టిరి...వైదికధర్మ ప్రచ్యుతిఁ జెందనారంభించిరి. దేశమన్ననో...సుఖమునుబడయుటకు...ప్రతిబంధములేకయుండెను. మహాపద్ముఁడు క్షత్రియకులనాశకుఁడుగా నతిశయిల్లినను బ్రాహ్మణులయొక్కయుఁ దదితరులయొక్కయు మర్యాదల నుల్లంఘనముఁ జేయకుండఁ బాలనఁజేయుటచే నఖండయశముఁ జెందె. కాని యాతని పుత్రులు తొమ్మండ్రు...రాజ్యమునకు వచ్చినతోడనే...బ్రాహ్మణాధిక్కారంబు గావింప మొదలుపెట్టిరి. అద్దానఁ గౌటిల్యుఁడు (చాణక్యుఁ...డు) ...తొమ్మండ్రునందులను బండ్రెండువత్సరములలోఁ బరిమార్చి మహాపద్ముని భార్య ముర...పుత్రుండగు చంద్రగుప్తు...పట్టభద్రుగ...మహాపద్ముని ప్రధానమంత్రియగు రాక్షసుని బ్రధానమంత్రిగఁ జేసి...తపంబునఁ దన కాలంబు గడపె. ఈకౌటిల్యునిచే రచింపఁబడిన యర్థశాస్త్రము నేఁటికిని వన్నెకెక్కుచు నున్నయది.

...మహాపద్ముని భార్య ముర...కొమరుండగు చంద్రగుప్తుఁడు...కలి 1236 వత్సరమునఁ బట్టభద్రుఁడై...సామ్రాజ్యమును బుత్రుండగు బిందుసారు...నందు విడిచి 1260...వత్సరమునఁ బరలోకమును జెందె. చంద్రగుప్తుని రాజ్యాభిషేకమువలన నక్కాలపు బ్రాహ్మణుల యాశయము తెల్లంబయ్యెడిని. చాణక్యుఁడన్ననో నందుల నుర్దంబడంచి లోకోపకారముఁ జేయనెంచెఁ గాని రాజ్యాధిపత్యాద్యైశ్వర్యంబుల నిసుమం

తయు నపేక్షింపక...డ...ఇట్టిసామర్థ్యవిరతులే బ్రాహ్మణులకు...గౌరవమును సంపాదించుచుండెడిని... బిందుసారుఁడన్నను చంద్రగుప్తునికంటె నెక్కుడు శాంతతతో పాలనఁజేసి కలి 1285...వత్సరమునఁ బరలోకగతుఁడయ్యె...అలగ్జాండరను...గ్రీసుదేశపురాజు...దండయాత్రఁజేయుచు నార్యావర్తపు జ్ఞానాతిశయము...తనదేశమునఁ బ్రసరింపఁజే...యుట దానంజేసి...నేఁటివఱకుఁ బాశ్చాత్యదేశములువడసిన యభివృద్ధి...సర్వవిధములఁ దెలియవచ్చుచున్నది. ఇక్కాలము మొదలు కొంతకాల మార్యావర్తమునకును గ్రీసుదేశమునకును రాకపోకలులోనుగాఁగల వ్యవహారంబులు...నడచెను. ఇట్టివిషయములకు సాక్షిభూతముగఁ జంద్రగుప్తుని రాజ్యకాలమున నతని పురమునకు వచ్చి యైదు సం॥లుండిన మెగస్తనీసు...వ్రాఁతలు వర్తిల్లుచున్నవి. చంద్రగుప్తుఁడలగ్జాండరు మరణానంతర మాతని సేనానాయకు...సెల్యూకసనునాతని నోడించి యాతని నొక సామంతరాజుగఁ జేసికొని యాతని కొమరితెను వివాహముచేసికొనుటచే మెగస్తని సిక్కడకు వచ్చుటకుఁ జరించుటకు నవకాశముగలె. ఈమెగస్తనీసు వ్రాఁత యాకాలపు టార్యావర్తపువైభవము సామ్రాజ్యము ప్రజల స్థితిగతులు...సత్యదయాశౌచాది...గుణసంపత్తి...రాజ్యాంగతంత్రము మొదలగునవి...సుకరముగఁ దెలిసికొన నెక్కుడుప్రయోజనకారి యగుచున్నది...

...బిందుసారుని యనంతరము సమస్తదేశములందు నఖండయశముసుగాంచిన యశోకుఁ...డు కలి 1284...భారతవర్ష సామ్రాజ్యమునఁ బట్టభద్రుఁడయ్యె. ఈతఁడు సుమారు 41 సం॥లు రాజ్యముచేసినట్లు...తండ్రితాతలట్లు గాక బౌద్ధమతాభిమానిగఁ దేజరిల్లినటులఁ దెలియవచ్చెడిని. ఈతని చారిత్రము విపులముగఁ దెలిసికొనుటకు శాసనములు పెక్కులు గలవు. దానంజేసి యీతని రాజ్యవైభవము వ్యవహారనైపుణ్యము మతప్రచారము భారతవర్షీయ స్థితిగతులు పరదేశీయసంబంధములు లోనుగాఁగల విషయములు లెస్సగఁ గననగును. ఈతఁడు రాజ్యమునకు వచ్చిన పండ్రెండవ సంవత్సరమునఁ గళింగరాజ్యమును జయించినటుల XIII శిలాశాసనమువలనఁ దెలియవచ్చెడిని. ఇతనిశాసనంబులందు సమకాలికులగు దేశాంతరరాష్ట్రాధిపతుల నామములు పేర్కొనఁబడినవి. దానంజేసి యాయా రాష్ట్రముల...కాలము లోనగునవి నిర్ణయింప నవకాశముగలుగు టటుండ నక్కాలమున భారతవర్షమున కేయేదేశములతో వ్యవహారములు మెండుగఁ గలవో యయ్యదికూడఁ దెలియనగును. ఈతఁడు...శిష్టాచారపరిప్రాప్తమగు మతము నవలంబింపక యక్కాలమున నచ్చటచ్చట మొలకలెత్తుచున్న బౌద్ధమతవ్యాప్తికై బహువిధంగులఁ బరిశ్రమచేయుటలో ననేకదేశాంతరములకు మతబోధకులఁ బంపినట్లును దెలియవచ్చుచున్నది.

...శూద్రులకు వేదాధికారమును యజ్ఞయాగాధికారమును...నిషేధించుటంజేసి...లేమికిఁ గొంత యసూయఁజెంది...బౌద్ధజైనమతముల శూద్రప్రభు లాశ్రయింప మొదలుపెట్టిరి. ఆతీరుననే యశోకుఁడును. ఈతఁడు సామ్రాజ్యాధిపత్యముఁ బడయుటచేఁ దనకుఁ బావనముగఁ దోఁచెడి మతమును వ్యాపింపఁజేయఁగడంగె. రాజానుమతో ధర్మః...ఈతఁడు బౌద్ధమతము నాశ్రయించినను వైదికధర్మమును హింసించుట

లోనుగాఁగల దుర్ణయములకుఁ బాల్పడినటులఁ దెలియరాదు కాని బౌద్ధమతము వ్యాప్తిఁ జెందుటచే వైదికధర్మానుయాయులకు నొత్తిడిగలుగుటయ కాక దేశమంతయు నీతిజాతులు సెడి యనర్థములఁ బాల్పడ నారంభించెను. అద్దానంజేసియే మౌర్యవంశ మచిరకాలములో నిర్మూలంబగుట.. శాసనములం దంటియాకస్ తియాస్... సెల్యూకసునికటారుమనుమఁడు టాలిమిఫిలడల్ ఫస్...మాగస్, అలగ్జాండరులదేశములందు ధర్మపాలనము జరుగవలయునని శాసించుటచే నాయా రాజ్యములందుఁగూడ నశోకుఁ డధికారముఁ జెందియున్నటుల నూహించితీరవలయును. దానంజేసి యక్కాలమున భారతవర్ష సామ్రాజ్యము విపులవ్యాప్తిఁ జెందియుండెనని నిస్సందేహముగఁ దెలిసికొననగును...దక్షిణమువనుండు రాష్ట్రము లన్నియుఁ బుష్కలముగ నతిశయమును జెందియున్నటుల స్పష్టముగఁ దెలియవచ్చుటచే నాసేతుహిమాచలము భారతవర్షము చక్కనిదశ ననుభవించుచుండినటులఁ దెలియనగు...చరిత్రాధారముల... నేఁటివఱకుఁ బ్రసరింపఁజేయుచున్న యశోకుఁడు పుత్రుండగు సుయశునకు రాజ్యము సంక్రమింపఁజేసి కలి 1320...కాలగతిఁ జెందె. సుయశుఁడు దశరథుఁడు...సంయుతుఁడు...శాలిశూకుఁడు...సోమశర్మశతధన్వుఁడు బృహద్రథుఁడు క్రమముగా రాజ్యమునకు వచ్చి యచిరకాలములో వంశసమాప్తి కలి 1387...తోఁ గనిరి. అంతస్వల్పకాలములో మౌర్యవంశ మంతరించుటకుఁ గల కారణము దమ్మ రాజ్యాధ్యక్షులుఁ జేసిన వైదికధర్మమునందలి కృతఘ్నతయే యని చెప్పనగును...ఏది యెట్లయినను మౌర్యులు పదిమంది సుమారు 137 వత్సరములు మగధరాజ్యమును బరిపాలనఁ జేయుచు నఖండ సామ్రాజ్యము ననుభవించిరి. వీరి కాలంబున...గుళ్ళు గోపురములు చావడులు మఠములు గుహాలు తటాకములు...లోనుగాఁగలవి యత్యధికముగ నభివృద్ధిఁ జెందుటచే...శాసనములు గా నొప్పుచున్నవి...

...సేనానాయకుండగు పుష్యమిత్రుఁడు...బృహద్రథుని జంపి...కలి 1374... మగధరాజ్యము...ను జెందె. ఈపుష్యమిత్రుని సంతతివారలు శుంగులని చెప్పఁబడుచున్నారలు. పుష్యమిత్రుని యనంతర మగ్నిమిత్రుఁడు ... సుజ్యేష్ఠుఁడు ... వసుమిత్రుఁడు...ఉదంకుఁడు ... పుళిందకుఁడు ... ఘోషవసువు...వజ్రమిత్రుఁడు... భాగవతుఁడు...దేవభూతి యనువారలు క్రమంబుగ...112 వత్సరములు భారతవర్షము నేలి తమకు వినాశకులగు కాణ్వులకు రాజ్యము నొప్పగించిరి. శుంగులలోఁ బుష్యమిత్రుఁ డెక్కుడు వైభవముఁ జెంది...క్రతువులనొనర్చినట్లు తెలియవచ్చెడిని. దానంజేసి మౌర్యులట్లు శూద్రులును బౌద్ధులును గాక క్షత్రియులు వైదికధర్మానుయాయులు దేవబ్రాహ్మణభక్తికలవారలని తెలిసికొననగును...దానంజేసి యక్కాలమున బ్రాహ్మణుల ప్రచారము బౌద్ధులకంటె న్యూనముగా నున్నటులఁ గానరాదు. పుష్యమిత్రుని కాలంబునఁ బాణిని సూత్రములకు మహాభాష్యము పతంజలిచే రచింపఁబడెనని కొందఱు తలంచుచున్నారలు. కాళిదాసుచే రచింపఁబడిన...మాళవికాగ్నిమిత్రనాటకమునకు నాధారముగఁ బుష్యమిత్రాగ్నిమిత్రుల చారిత్ర మొకింత స్వీకరింపఁబడినట్లు పుష్కలముగఁ దెలియనగు. పుష్యమిత్రుఁడన్ననో...కలి 1410... వఱకుఁ బరిపాలనఁ జేసెను.

...పుష్యమిత్రవంశజుల...లో...దేవభూతి నతని యమాత్యుండగు వసుదేవకణ్వుఁడు చంపించి మగధరాజ్యసామ్రాజ్యము నధిష్ఠించెను. కలి 1497...మొదలు 45 వత్సరములు వసుదేవకణ్వుఁడు...భూమిత్రుఁడు...నారాయణుండు...సుశర్మ క్రమముగాఁ బరిపాలన మొనరించిరి...ఇయ్యది...మొట్టమొదట బ్రాహ్మణులు పరిపాలనము సర్వవిధములఁ జేయఁగడంగిన తరుణము. ఇదియే వైదికధర్మప్రచ్యుతికి బ్రాహ్మణులఁ ద్రోయుటకు మొదటిబీజము. కలియుగారంభమున నమాత్యపదవు లధిష్ఠించి క్రమక్రమముగ నేఁటికి సామ్రాజ్యము నధిష్ఠించునంతటి పేరాసను బ్రాహ్మణులు సెందునంతటి ప్రాబల్యము గలిగెనెంచెను...పేరాసచేతను దుర్మార్గముచేతను సామ్రాజ్యము నధిష్ఠించుటచే నచిరకాలములోనే కాణ్వవంశ మంతరించెను.

రాజులపేర్లు	ఆంధ్రవంశము రాజ్యము నెక్కిన వత్సరము	రాజ్యము చేసిన వత్సరములు
1 బలిపుచ్ఛకుఁడు	కలి 1542...	23
2 కృష్ణుఁడు	1565...	18
3 శాతకర్ణి	1583...	56
4 పూర్ణోత్సంగుఁడు	1639...	18
5 శాతకర్ణి	1657...	56
6 లంబోదరుఁడు	1713...	18
7 పిలకుఁడు	1731...	12
8 మేఘస్వాతి	1743...	18
9 శతస్వాతి	1761...	18
10 స్కందస్వాతి	1779...	7
11 మృగేంద్రశాతకర్ణి	1786...	3
12 కుంతలశాతకర్ణి	1789...	8
13 శతశాతకర్ణి	1797...	1
14 పులోమావి	1798...	36
15 మేఘశాతకర్ణి	1834...	38
16 అరిష్టశాతకర్ణి	1872...	25
17 హాలుఁడు	1897...	.5
18 పలలకుఁడు	1902...	5
19 పుళిందసేనుఁడు	1907...	21
20 సుందరుఁడు	1928...	3
21 శాతకర్ణి	1931...	½
22 శివస్వాతి	1932...	28
23 గౌతమపుత్రుఁడు	1960...	21

రాజులపేర్లు	ఆంధ్రవంశము రాజ్యముసెక్కిన వత్సరము	రాజ్యముచేసిన వత్సరములు
24 అరిమానుఁడు	1981...	28
25 శాతకర్ణి	2000...	28
26 శివశ్రీ	2037...	7
27 శివస్కందుఁడు	2044...	7
28 యజ్ఞశ్రీ	2051...	19
29 ద్వియజ్ఞుఁడు	2070...	6
30 చంద్రశ్రీ	2076...	10
31 పులోమావి	2086-93,..	7

కాణ్వులలోఁ గడపటివాఁడైన సుశర్మ...భృత్యుండగు బలిపుచ్ఛకునిచేఁ జంపఁబడియె. రాజ్య మాక్రమింపఁబడియె. ఆంధ్రదేశ మిదివఱకు నించుమించుగా...సామంత రాజులచేఁ బరిపాలింపఁబడుచుండెను. మగధరాజ్యమునందలి విప్లవకాలంబులం దీసామంత రాజు లొక్కొక్కరు స్వాతంత్ర్యమును వహింపుచుఁ గ్రమంబుగ నొక్కొక యవకాశంబున నతిశయకార్యంబుల నెఱపుచుఁ బ్రసిద్ధిగాంచుచుండెడివారలు...నేఁటికన్ననో మగధరాజ్య మంతఃకలహములతోఁ క్షీణింప...బలిపుచ్ఛకుని యధీనంబయ్యె. బలిపుచ్ఛకుఁడు కలి 1542...రాజ్యాధిపత్యము వహించె. ఈతని వంశజులు ముప్పదిమంది కలి 2093...వఱకుఁ బాలనగావించిరి. వారల నామములును బాలనఁజేసిన కాలమును పైనుదాహరింపఁబడియె. ఆంధ్రులు...భారతవర్షము నంతయు స్వాధీనముఁజేసికొనిరనుటకు సందియములేదు...వీర లందఱును బౌద్ధమతస్థులగుటంజేసి తత్ప్రచార మెక్కుడుగా వైదికధర్మ మించుమించుగ మూలఁబడియుండెనని చెప్పనగును...ఆంధ్రవంశ మంతరింప...గుప్తవంశజులు మగధరాజ్యము నేలిరి...

గుప్తవంశజులలో మొదటివాఁడు చంద్రగుప్తుఁ...డు. ఈతఁడు 7 వత్సరములు రాజ్యము నేలి...సముద్రగుప్తుఁడను పుత్రునకు రాజ్య మొప్పగించి పరలోకముఁ జెందెను. సముద్రగుప్తుఁడన్ననో 51 సం॥ము లాసేతుశీతాచలసామ్రాజ్యము ననుభవించె. సముద్రగుప్తుని యనంతర మాతని వంశజు లాఱుగురు కలి 2321...వఱకు...పాలనగావించిరి. గుప్తవంశముతో మగధసామ్రాజ్య మస్తమించి...నానాముఖములఁ బరువిడఁజొచ్చెను... కావ్యనాటకాది సంస్కృతగ్రంథము లీగుప్తులకాలమున నెక్కుడు వెలువడినటుల... కాళిదాసు రెండవచంద్రగుప్తునియొక్కయు మొదటికుమారగుప్తునియొక్కయుఁ గాలంబున నున్నటుల...ముద్రారాక్షసప్రణేత విశాఖదత్తుఁడు రెండవచంద్రగుప్తుని కాలమున నుండినటుల...జ్యోతిశ్శాస్త్రముగూడ నత్యద్భుతగ్రంథముల నీకాలమునఁ గనినటుల నార్యభట్టు వరాహమిహిరుఁడు బ్రహ్మగుప్తుఁడు నీకాలము నలంకరించినట్లు పాశ్చాత్యులు తలంచుచున్నారలు...మహాపద్ముఁడు మొదలు నేఁటివఱకుఁ బాలకు లందఱు నించుమించుగ శూద్రులుఁ దత్తుల్యులు నగుటంజేసి...వేదశాస్త్రముల బ్రాహ్మణులు వారికి వినిపింపరైరి.

...వారలు పాలి ప్రాకృతము లోనుగాఁగల దేశీయభాషలతో వ్యవహారము నలుపుచు వచ్చిరి...బౌద్ధాదిమతప్రచారమున కెక్కుడు నవకాశము గల్గె...పాలకులకు వేదశాస్త్రంబులందు నైరస్యము గల్గె. పాలకులకు గౌరవము లేనిచో మత మభివృద్ధిఁ జెందుట కష్టము. దానంజేసి...విద్వాంసులు వేదశాస్త్రంబులందుఁ బ్రామాణ్యము...గలుగఁజేయు...కావ్యనాటకాదిగ్రంథముల రచింప మొదలుపెట్టిరి. ఆతీరుననే పాటలీపుత్రము నేలిన రాజకుమారులకు నీతిగఱప విష్ణుశర్మయను బ్రాహ్మణుఁడు పంచతంత్రము రచించినటులఁ దెలియవచ్చెడిని...గుప్తవంశ మంతరించిన పిదప సుమారు మూడువందల సంవత్సరములు భారతవర్షము ఖండమండలాధిపులచే...పాలింపఁబడుచుండెను...అట్లుఖండసామ్రాజ్యము లేకపోయినను...భారతవర్షీయ...విద్యావైభవముఁ బ్రజాసౌఖ్యము నెప్పటియటు లగుచునే యుండె...ఈమూడువందలవత్సరములలోఁ గొంతకాలము కంకవంశజులును గొంతకాలము యవనులును విజృంభించినటులఁ గొంతవఱకుఁ దెలియవచ్చెడిని...

శ్లో॥ యావత్పరీక్షితో జన్మ యావ న్నందాభిషేచనం
ఏత ద్వర్ష సహస్రంతు జ్ఞేయం పంచాశదుత్తరం
ప్రయాస్యంతి యదా చైతే పూర్వాషాఢాం మహర్షయః
తదా నందా త్ప్రభృ త్యేష కలి ర్వృద్ధిం గమిష్యతి

కలియుగమున 1050 సం॥లు గడవ నందుని యభిషేకము మొదలుకొని కలి యభివృద్ధిఁ జెందునని పైవచనములవలనఁ దెలియవచ్చుచున్నది...ధర్మవిప్లవము 1050...మొదలు ప్రారంభించునని ... తాత్పర్యము...బ్రహ్మక్షత్రియజాతులు 1050...వఱకు మర్యాదచెడకుండ వచ్చినవి...ధర్మవిప్లవంబు గలుగ నవకాశము లేకుండె...ఇప్పుడన్ననో ధర్మవిప్లవమునకు మూలకారణమగు క్షత్రనాశనము ... శూద్రప్రభుత్వము ప్రారంభమయ్యె...కుధర్మముల బోధించు వంచకులు...బయలువెడలిరి. ఇక్ష్వాకువంశమున...శాక్యసింహుఁడు...వైశాలివంశమున జైనుఁడు నుద్భవించి...మౌనివృత్తి నవలంబించి...రి...జైనబుద్ధుల యనుచరులు గురు...బోధల విజృంభింపఁజేయుచు...పారివ్రాజ్యవృత్తుల స్వీకరింపుచు...నలుదెసలఁ జరింప నారంభించిరి. వీరల బోధల తాత్పర్యము వైదికధర్మనిర్మూలనంబు. వైదికధర్మమునకు శాస్త్రచోదిత వర్ణాశ్రమధర్మంబులు శ్రౌతస్మార్తకర్మంబులు నాలవాలంబులు...శ్రౌతస్మార్తకర్మంబుల యథావిధిగ నాచరించుట జడులకును నలసులకును జంచలస్వభావులకును...దుర్ఘటంబు. దానంజేసి జైనబౌద్ధుల...దుర్బోధలు ... భారతభూమి...వ్యాపించ ... వేదానధికారులయందు ముఖ్యముగఁ బ్రసరించె...మౌర్యులలోను నాంధ్రజాతీయులలోను వారలకు సమకాలికు లగు రాష్ట్రీయప్రభువులలోను క్రమంబుగ నీదుర్బోధలు వ్యాపించి సుమారు 1300 వత్సరములలో భారతభూమి...వైదికధర్మవిద్వేషులగు జైనబౌద్ధాది కుమతములతో నిండి...దురాచారవర్తులును గులగోత్రముల విడనాడి మతములను పేర స్వచ్ఛంద విహారమునఁ జరించు స్త్రీపురుషసంఘములును...పెరిఁగి జగదుపద్రవమున కాకర

మయ్యె...ప్రభువులు దుర్మతంబులఁ జొచ్చి యభిమానముతోఁ బ్రవర్తించినను దుర్మత ప్రచారము విపులమగుటకు 1300 వత్సరములు పట్టె...అప్పటికైనను హీనజాతులు దక్క...బ్రాహ్మణు లించుకేనియుఁ గలంచఁబడలేదనియుఁ గలంచఁబడినను గొంత వఱకు వింధ్యోత్తరములందలివారలు మాత్రమే చెడిరనియు నిస్సందేహముగఁ జెప్ప నగు...2050—ప్రాంతమున...న్యూనజాతులవారలు

శ్లో॥ సర్వే బ్రహ్మ వదిష్యంతి సంప్రాప్తేతు కలౌ యుగే
నానుతిష్ఠంతి మైత్రేయ! శిశ్నోదరపరాయణాః.

అను పౌరాణికవచనమునకు వన్నెదే లోకమును గలంచుచుండిరి...బౌద్ధాది మతము లార్యావర్తమున వ్యాపింప నింతకాలము పట్టెనా యని కొందఱు శంకింప వచ్చును...భారతవర్షీయ...ఆచారవ్యవహారములు...హఠాత్తుగ మార్పునొందింపఁ బడునంతటి యల్పములు గావు. సుమారు... క్రీ. 1000 సంవత్సరమునుండియు నార్యావర్తమున నఖండసామ్రాజ్యముఁ గైకొని ఖడ్గముఁ జేఁబూని మతవ్యాప్తికై ప్రవర్తించిన 750 సం॥ల మహమ్మదీయప్రభుత్వ మార్యావర్తమున నెంతమహమ్మదీయమతవ్యాప్తి కలుగఁజేసె?...43 కోటుల జనమున 6 కోటులుమాత్రమే మహమ్మదీయులుగ గణింపఁబడుచున్నవారలు...మహమ్మదీయసామ్రాజ్యము మరలుచుండఁ గ్రైస్తవమత ప్రవర్తకులు...వైదికధర్మంబు నిర్మూలంబుఁ జేయఁ జూచుచున్నవారలే...సంఘసంస్కారులు...నూఱువత్సరములనుండి చేయు ప్రయత్నము లెట్లుపరఁగె?...మహమ్మదీయుల దండయాత్రలు మొదలు...సుమారు వేయివత్సరములందును...విప్లవహేతువులే యభివృద్ధియగుచుండినను వైదికధర్మము...మూర్తీభవించియున్నదని యెల్లవారలు నెఱింగిన విషయమే,...మహమ్మదీయ క్రైస్తవ బాహ్యార్యసామాజికుల నిందలచే దేవాలయంబులయందు...భక్తి యెంతవఱకుఁ దగ్గెనో యోజింపుఁడు...జైనబుద్ధులు గొంత వఱకు హీనజాతుల...వశముఁ జేసికొని...రనునది సత్యమే...

...ఇటుండఁ గలి 2545...సుధన్వుఁడను రాజు...జైనబౌద్ధులఁ జెండాడి యుద్ధృతముల నడంచెను. సుధన్వుఁడు గుజరాతుదేశము నేలినట్లు కొన్ని శాసనముల వలన...కాశీక్షేత్రమునం దున్నటులఁ గొన్నిగ్రంథములవలనఁ దెలియవచ్చుచున్నది. కాశీక్షేత్రమునందును గుజరాతుదేశమునందును సమకాలికులగు సమానాహ్వయులు జైనబౌద్ధాదులఁ బరిమార్చినవారలుభయులుండుట వింతగాదు. ఆకాలమున రాష్ట్రీయ ప్రభువు లందఱుఁ గుమారిలభట్టును భగవదవతారమూర్తియని కొల్చి యామహామహుని శాసనముల ననుసరింప వైదికధర్మవ్యాప్తి...భారతవర్షమున నచిరకాలంబునఁ బరఁగె...క్రొత్తధర్మము స్వీకరించునటులఁ జేయుట కష్టము...స్వధర్మము నాచరించునటులఁ జేయుట కించుకేనియుఁ గష్టముగాదు...వైదికధర్మవృక్షముల నడుమఁ గలుపుభంగి విజృంభించిన జైనబౌద్ధాదిమతంబులు నిర్మూలనముఁ జెంద భారతవర్షము వైదికధర్మముతో

నతిశయముఁజెందె. కుమారిలభట్టు భారతవర్ష పురోవృద్ధికిని వైదికధర్మవ్యాపనమునకును దన జీవితము ధారవోసి కలి 2609...నిర్యాణంబుఁజెందె.

...బ్రహ్మవిద్యనుపదేశించి... శ్రీశంకరభగవత్పాదాచార్యులు...నిర్యాణదివసమునఁ బ్రయాగక్షేత్రమునఁ గుమారిలభట్టుయొక్క యాశ్రమమున నఖండయశంబును బడసె...జైనవిజయ మిట్టుల వక్కాణించుచున్నది.

శ్లో॥ పశ్చాత్పంచదశే వర్షే శంకరస్య గతే సతి
భట్టాచార్యకుమారస్య దర్శనం కృతవాన్ శివః.

...శంకరుండు...మానవశరీరమున జనించి భారతవర్షమును బావనముఁజేసినకాల మత్యల్పము...

శ్లో॥ అష్టవర్షే చతుర్వేదీ ద్వాదశే సర్వశాస్త్రవిత్
షోడశే కృతవాన్ భాష్యం ద్వాత్రింశే ముని రభ్యగాత్.

లోకశంకరుని చారిత్ర మంతయు బుధు లీముప్పదిరెండక్కరములలో సంగ్రహముఁజేసిరి. ఈమహానుభావుఁడు...కలి 2593 వత్సర...మున నవతరించె...వైదికధర్మవృక్షంబులను బ్రహ్మవిద్యావనంబులఁ బ్రతిష్ఠఁజేసె...భారతవర్షీయ రాజ్యాంగతంత్రమును సంస్కరించె...వైదికధర్మరక్షక దుర్గంబులో యనవొప్పు...పీఠంబుల...ప్రతిష్ఠించె...ఇట్టిపీఠముల యాజ్ఞల...సర్వజనులును వర్తింపవలయునను శాసనముచేఁ బరమహంసపరివ్రాజకా...ధిపత్యమును క్షత్రియపాలకమున నెలకొలిపె...పీఠశాసనానుసారముగ ధర్మమును బ్రవర్తింపఁజేయఁ బరిషత్తుల సభాపతుల నేర్పఱిచె...ఇట్లు కుమతంబుల...వారించి సన్యాసధర్మమును యథావిధిఁ బ్రతిష్ఠించి...2625...బ్రహ్మలోకముం జేరినది మొదలు మహమ్మదీయశకము భారతభూమిఁ బ్రవర్తించువఱకు నాజగద్గురు...లచేఁ బ్రతిష్ఠింపఁబడిన వైదికధర్మసామ్రాజ్యమున...సర్వవిధములఁ బరిపాలనఁజేయఁబడియెను...కలి 2625...వత్సరమునుండి నేఁటివఱకు...శంకరభగవత్పాదపరంపర యభివృద్ధినొందుచు...న్నది...పీఠములు ప్రధానస్థానములుగ...రాష్ట్రీయప్రభువులు కార్యనిర్వాహకప్రభువులుగ నించుమించుగఁ గలి 4302...వఱకు భారతవర్ష...ము...పాలింపఁబడె...

...క్షాత్రము లేనిచో దేశమును...రక్షించుట కష్టము. దానంజేసి హతశేషులగు క్షత్రియులయందుఁ దేజోవంతులును బరాక్రమవంతులును నగు పురుషు లుత్పత్తిఁజెందునటుల బ్రాహ్మణశ్రేష్ఠులు...మహాయాగము గావింప...2902...ప్రాంతమున నలుగురు మహావీరులగు క్షత్రియులు గలిగిరి. వీరలు ప్రమరుఁడు వయహాని శుక్లుఁడు తోమరుఁడు...ప్రకృతము...క్షత్రియులందఱు నించుమించుగ నీవంశములవారలనియే చెప్పవచ్చును...వారలు...రాష్ట్రీయప్రభువులుగా నొప్పుచుఁ జిట్టచివరకు భారతభూమిని మహమ్మదీయప్రభుత్వమునకు నొప్పగించిరి...

...ప్రమరుం డంబతోఁగూడిన పట్టణము నిర్మించె...దేవత ప్రతిష్ఠింపఁబడినచో...ప్రతిష్ఠఁజేసినవారల నామములో వాడుట సహజసిద్ధమైయున్నది...ఇందులకుఁ దార్కాణము రామేశ్వరము. అచట...రామచంద్రుఁడు పరమేశ్వరలింగమును బ్రతిష్ఠఁజే...సినట్లు శ్రీమద్రామాయణము చాటుచున్నది...లోకు లందఱు నీయీశ్వరలింగమును రామేశ్వరలింగమని చెప్పుచున్నారలు...శ్రీరామునిచే నారాధింపఁబడిన లింగమని యభిప్రాయము. రామేశ్వరు...క్షేత్రమగుటచే నాస్థలమునకు రామేశ్వరమను వాడుక గల్గె...ఆతీరుననే ప్రమరుఁడు ప్రతిష్ఠఁజేసిన యంబయగుటచేఁ బ్రమరాంబ...క్రమముగా భ్రమరాంబ యయ్యె. దానంజేసి భ్రమరాంబాక్షేత్రమని...శ్రీశైలము ప్రమరునికి వాసస్థానముగా నలరెననియుఁ బ్రమరవంశమునకు మొదటిస్థానమనియు నూహింప నవకాశముగలిగియున్నది...ప్రమరుఁడు...భ్రమరాంబాక్షేత్రమున రాజధాని కలి 2946...వత్సరమున నేర్పఱచుకొనినటుల నిశ్చయింపవచ్చును. ప్రమరుని కైదవవాఁడగు గంధర్వసేనున కిద్దఱు కుమారులు. అందుఁ బెద్దవాఁడగు శంఖుఁడు తనస్థానమున రాజ్యముఁజేయుచుండ విక్రముండను రెండవవాఁ డు...జ్జయనీపురంబును స్వాధీనముచేసికొని మహాతిశయంబునం బరిపాలనగావించి...న కతమున నాతని శకము నేఁటివఱకు...భారతభూమిని నతిశయము గనుచున్నది. ఇట్టిసామ్రాజ్యప్రారంభకాలము కలి 3045...

...ఉజ్జయనీపుర...ము విద్యాస్థానముగ వర్ధిల్లెడిదని యప్పురము నేలి కలి 2645...వత్సరమునఁ బరలోకగతుఁడైన శ్రీహర్షవిక్రమార్కుని చారిత్రమువలనను దత్పూర్వచారిత్రమువలనను స్పష్టముగఁ దెలియనగును. శ్రీహర్షవిక్రమార్కునికిఁ బూర్వ ముజ్జయనీపురము నాతని తల్లికిఁ దండ్రి...పాలనఁజేయుచుండెను. తాతయనంతరము శ్రీహర్షవిక్రమార్కుఁడు పట్టభద్రుండయ్యె...తల్లి యుజ్జయనిరాజు కొమరిత. తండ్రి...చంద్రశర్మయను నఖండవిద్వాంసుఁడు ..పతంజలిచే రచింపఁబడిన మహాభాష్యమును జంద్రశర్మ పతంజలిశిష్యులగు గౌడపాదులవలనఁ బుష్కలముగ నభ్యసించి...ప్రచారమున నిలిపె...పిమ్మటఁ దురీయాశ్రమంబుఁ జేకొని యా గౌడపాదాచార్యభగవత్పాదులవలననే బ్రహ్మవిద్య గ్రహించి...గోవిందభగవత్పాదాచార్యాహ్వయుఁడై ... శంకరభగవత్పాదాచార్యుల కు...పదేశించె ... ఈ...మహామహుఁడు గౌడపా...దాచార్యులు వీర లుభయులు నుజ్జయనీపురము నలంకరించియుండిరి. గౌడపాదాచార్యులన్ననో పతంజలి ముఖమున...వ్యాకరణమహాభాష్యమును బ్రహ్మచర్యమునను దురీయంబున శుకబ్రహ్మర్షి వలన బ్రహ్మవిద్యను బడసిన మహాపురుషుఁడు...చంద్రశర్మనివాసముచేతను...శ్రీహర్షవిక్రమార్కుని పరిపాలనముచేతను బవిత్రమైన యుజ్జయనీపురము...విద్యాపీఠముగ నతిశయిల్లెనని చెప్పుట వింతగాదు...

...వన్నెకెక్కిన స్థలమగుటచేతనే ప్రమరవంశోద్భవుండగు విక్రమార్కుఁ డు...జ్జయనీపురంబున విజృంభిం...చి...యశమువహించినట్లు భవిష్యత్పురాణంబు వర్ణింపుచున్నది...ఈతం డు...జ్జయనీపురము...సుమారు నూఱువత్సరములు పాలనగావించి...పరలోకమునకరిగె...పుత్రుండు దేవభక్తుఁడు కలి 3145...(క్రీ॥ 44)

వత్సరమునఁ బట్టభద్రుఁడై పదివత్సరములు రాజ్యముఁజేసి తన పుత్రుండగు శాలివాహనునికి రాజ్య మధీనముఁజేసి పరలోకగతుఁడయ్యె. శాలివాహనుఁడన్ననో మహాపరాక్రమశాలి...ఈతఁడు కరూరు...న శకులను బరిమార్చినట్లును నాకాలజ్ఞాపకముగ శకప్రారంభముఁ జేసినటులను గొందఱు దలంచుచున్నారలు. అట్టికాలము క్రీ. 78...విక్రమార్కశకమట్లే శాలివాహనశకముగూడ నాసేతుశీతనగ మతిశయమును గనుచున్నది... శాలివాహనుఁడన్ననో సుమారఱువదివత్సరములు పాలనగావించినట్లు తెలియవచ్చుచున్నది...క్రీ. 138 వత్సరమునఁ బరలోకగతుఁడయ్యె. శాలివాహనుని యనంతరము శాలిహోత్రుఁడు శాలివర్ధనుఁడు శకహంత సుహోత్రుఁడు హావిర్హోత్రుఁడనువారలు క్రమముగ 250 వత్సరములు రాజ్యముఁ బరిపాలింపుచు వచ్చిరి...క్రీ. 388 వత్సరమున నింద్రపాలుఁడు రాజ్యమునకు వచ్చెను. ఈతఁ డింద్రావతియను పట్టణమును గట్టెను. ఈతని...కుమారుఁడు క్రీ. 438 వత్సరమునఁ బట్టభద్రుండై మాల్యవతీనగరమును గట్టెను. ఈతఁడును నీతని యనంతరము గ్రమముగా వచ్చిన శంభుదత్త భౌమరాజ వత్సరాజులనువారలును సుమారు 180 వత్సరములు రాజ్యము నేల...క్రీ 618...భోజరాజను నాతఁడు పట్టభద్రుఁడయ్యె. ఈతనికిఁ గాళిదాసను నాతఁ డొక మంత్రిగ నుండినట్లు భవిష్యత్పురాణము వల్కుచున్నది...క్రీ. 622 వ వత్సరమున నఖండయశమున నున్నటుల—సుమా రఱువదివత్సరములు పాలనగావించినట్లు తెలియవచ్చెడిని. భోజరాజునకుఁ బిమ్మట రెండవ శంభుదత్తుఁడు బిందుపాలుఁడు రాజపాలుఁడు మహానరుఁడు సోమవర్మ కామవర్మ వీరసింహుఁ...డు రంగపాలుఁడు కల్పసింహుఁడనువారలు క్రమముగా రాజ్యము నేలి గంగాసింహు...నికి నప్పగించిరి. గంగాసింహుఁడన్ననో క్రీ. 1190—ప్రాంతమున మహమ్మదీయుల యధీనముఁజేసి పరలోకగతుఁడయ్యె...

...రెండవవాఁడగు వయహాని...అజ్మీరుపురమును గట్టి పదినంవత్సరములు పరిపాలనఁజేసి పుత్రుండగు తోమరుని యధీనముఁ జేసి పరలోకగతుఁడయ్యె...తోమరునికి నేడవవాఁడగు వీరవిహాంతకుఁడు వీరయను కొమార్తె నుజ్జయనీపురము నేలిన విక్రమార్కున కిచ్చి పరిణయంబు గావించె...విక్రమార్కునితో సమకాలికుఁడని తెలియ నగును. వయహానియు నజ్మీరుపురమును బ్రమరుఁడు బ్రమరాంబాక్షేత్రమును గట్టిన కాలముననే గట్టెననియు గుర్తెఱుంగునది. వీరవిహాంతకుఁడు కలి 3078...వత్సరమునఁ బరలోకగతుఁడైనట్లు తెలియవచ్చెడిని. వీరవిహాంతకుని ప్రపౌత్రుఁడగు మొదటిచంద్రగుప్తుఁడు...క్రీ. 76...రాజ్యము నధిష్ఠించెను. అతని పుత్రుండు రెండవచంద్రగుప్తుఁడు...క్రీ. 120...రాజ్యమునకు వచ్చి మహావీరుఁడను యశమును గాంచె... శాలివాహనునితో నీతఁడు కొలఁదికాలము సమకాలికుఁడై శాలివాహనుని యనంతరము గొప్పయశమును బడసె. ప్రమరవంశమునందలి వీరసింహునితో సమకాలికుండగు జయసింహుఁడు మహాపరాక్రమవంతుఁడై యశ్వమేధమును గావించెను. జయసింహుని ప్రపౌత్రుండగు ననంగపాలుఁ డింద్రప్రస్థపురము నుద్ధరించి యచట రాజ్యము నేలుచు నించుమించుగా, క్రీ. 1191...రాజ్యము మహమ్మదీయుల యధీనముఁజేసి పరలోకగతుఁడయ్యె.

...మూఁడవవాఁడగు శుక్లుండు ద్వారకయందుఁ బ్రమర వయోహానులతో సమకాలంబుననే రాజ్యము ప్రారంభించెను. శుక్లునికి నాలవవాఁడగు విసేనుఁడు కొమరితెను విక్రమార్కుని కిచ్చి పరిణయంబు గావించెను...వీరవిహాంతకుని కొమరితెను...విసేనుని కొమరితను బరిణయముఁజేసికొనిన...విక్రమార్కుని యతిశయమును మూఁడురాష్ట్రములకును గల...సంబంధమును సుకరముగఁ దెలియనగు. విసేనుని పౌత్రుండగు సింధువర్మ ...క్రీ. 64...వఱకుఁ బరిపాలనచేసి సింధుద్వీపుఁడను పుత్రునకు రాజ్యము నప్పగించి పరలోకగతుఁడయ్యె. సింధుద్వీపునకు నేడవవాఁడగు కృష్ణవర్మ...ఉదయపురమును గట్టి క్రీ. 614 వత్సరమునఁ బరలోకగతుఁడయ్యె. కృష్ణవర్మకు నాఱవవాఁడగు జయపాలుఁడు క్రీ. 614 ..రాజ్యమునకు వచ్చి కాన్యకుబ్జపురమును గట్టెను. అప్పటినుండియు శుక్లవంశము కాన్యకుబ్జపురమున రాజ్యముఁజేయ నారంభించెను. శుక్లవంశమునఁ జివరకు రాజ్యమునేలిన లక్ష్మణునికి దుంధుకారుఁడు కృష్ణకుమారకుఁడు పృథ్వీరాజు...పుత్రులు...వీరలు క్రీ. 1190 సం॥తో రాజ్యము మహమ్మదీయుల యధీనముఁజేసి యంతరించిరి...

...నాలవవాఁడగు పరిహారుఁడు వంగదేశమున రాజ్యము నేర్పఱచుకొనెను. పరిహారునకు నేడవవాఁడగు శకుఁడు...సమకాలికుఁడగుట శాలివాహనశకము శకనృపకాలమని...గౌరవము నొందుచున్నది. నేఁటికి శకనృపకాలమన్న శాలివాహనశకమని వ్యవహారము రూఢిగఁ గలదు. శకుని కొమరిత...ను శాలివాహనున కిచ్చి వివాహముఁజేసినట్లు తెలియవచ్చుచున్నది. శకుని పౌత్రుఁడు కాశివర్మ...క్రీ. 188 వత్సరమునఁ బరిపాలనఁ జైకొని కాళీఘట్టమను పట్టణమును గట్టెను. అయ్యదియె కలకత్తా ... పరిహారవంశమునఁ గ్రమముగ, క్రీ. 1000 సం॥ రాజ్యమునకు వచ్చిన నదీవర్మ...నవద్వీపమను పురమును గట్టెను...నేఁటివఱకు నాపురము న్యాయశాస్త్రమున కాకరముగ నిలిచియున్నది...పరిహారవంశము ముప్పదియాఱవవాఁడు క్రీ. 1190 ప్రాంతమున రాజ్యమును మహమ్మదీయుల యధీనముఁజేసి యంతరించెను. ఇంచుమించుగా ... క్రీ. 1200 సం॥ కుత్తర హిందూస్థాన మంతయు మహమ్మదీయసామ్రాజ్యమునకుఁ జెందెను...ఇట్లార్యావర్తము మహమ్మదీయసామ్రాజ్యమునకు లోఁబడినను ... ఖండమండలాధిపతులు...తమ రాష్ట్రములఁ బాలించుకొనుచుండెడివారలే...ఇయ్యవి వింధ్యకు నుత్తరభాగము ... మార్పులే యనియు దక్షిణభాగ మింకను...1200 సం॥కుఁ జిక్కలేదను నదియు నిర్వివాదము.

...దక్షిణహిందూస్థానమునందు...గ్రామపరిషత్తులు జనపదపరిషత్తులు ప్రజల సత్యదయాశౌచములు...దేవబ్రాహ్మణభక్తి లోనుగాఁగల మహదతిశయములు...మూర్తీభవించియుండుటచేఁ బరదేశీయుల దాడులు...లేక...ధర్మమునకు నిలయముగఁ బరఁగు ...చుండెడిది

... కలియుగాది ...నుండియు...4302... క్రీ. 1200 వఱకునుగల...చరిత్రము సంగ్రహముగ సప్రమాణముగ నిరూపించియున్నారము. ఇట్టి దిఙ్మాత్రప్రదర్శనముచే భారతవర్ష చారిత్రమునందుఁ బాశ్చాత్యచారిత్రకారుల...వారల ననుసరించెడు నస్మద్దేశీయుల...దురభిప్రాయములు...దొలఁగి...తత్త్వము తెల్లమగు. కావునఁ జరిత్రాన్వేషణతత్పరు లిట్టి ప్రదర్శనమును దమ యన్వేషణచేతను బుద్ధివైశద్యముచేతను సర్వవిధముల నలంకరించి భారతవర్ష...మునకు...వన్నె దెచ్చుదురుగాక...

—: కవిత :—

(వద్దిరాజు శేషగిరిరావుగారు)

మ. తల పంకింపఁగఁజేయఁగావలయు విద్వద్వ్రాతముం గైత తా
తలఁపన్ సాధ్యముగాని కల్పనలతో ధారాధరామోఘ ధా
రలతో మంజులమంజులాంబుజ వినిర్యత్స్వాదుమాధ్వీధునీ
చల దుత్తుంగతరంగ నిస్వన రటత్సారంగ సాంద్రధ్వనిన్. 1

ఉ. రావలె నాకునై కవిత రంగదభంగతరంగసంఘురం
హోవిలసత్త్వరం గవు లహోయని చేయ శిరఃప్రకంపమున్.
భావములన్నవో విమలపంకజషండ మరందబిందు సం
ప్లావిత వాగ్ఝరిన్ ముదమెలర్పఁగఁజేయవలెన్ బుధాళికిన్. 2

చ. ప్రతిపదమందు నచ్చెరువు భాసిలుచుండ ననేకరీతులన్
సతత ముదావహమ్మయి లసత్పదచిత్రత నర్థవైఖరీ
యుతి యొసలారఁ గావ్యగుణయుక్తి నెసంగుచు వారిశయ్యలన్
కుతుకము గూర్పఁగావలయుఁ గోవిదపామరపాళి కెంతయున్. 3

చ. ఇది కవనమ్ము చేయువిధ. మిష్టపదార్థరసప్రపూర్ణ ము
త్ప్రద ఘనభావనామహితపద్యచమత్కృతి కల్గియుండి యే
కొదవయు లేక కబ్బములఁ గూరిచినం దగుఁగాక సారెకున్
కొదికినఁ దీయనైన తెనుఁగున్నుడికారము వన్నె వాయదే? 4

చ. నవరసహీనమైన కవనమ్ము వనమ్ము. వనమ్ముగాదు. పే
లవము లవమ్ము వమ్ముసుమి. లాలిచి మాధురి యార్జవమ్ము సౌ
ష్ఠవముఁ బ్రసాదముం గలిగి చప్పున గుప్పున నచ్చుగ్రుద్దిన
ట్లు వినిన కన్నవాని తలలో నిలువందగుఁ గైతయన్నచోన్. 5

శా. పద్యంబల్లిన శ్రోతలెల్లరును వహ్వాయంచుఁ గొండాడఁగన్
హృద్యమ్మై తనరారఁగావలదొకో? ఎన్నని సమ్మానముల్
సద్యఃప్రాప్తముగా నొసంగవలదే? సామాన్యవృత్తమ్ములన్
గద్యప్రాయముగా వచించునెడ శృంగారంబు తోరంబుగన్
చోద్యం బావహిలంగఁజేయవలదే చొక్కారపున్ రీతులన్?
విద్యావంతులుగూడ నొందలల నుద్వేగమ్ముమై నూఁపఁగా
నుద్యోగింపఁ దలంపఁగావలదె! ఓహో! పీరిసాహిత్యమున్
ప్రోద్యన్నూతనకల్పనాగరిమ భావోద్రేకపాకాదివై
శద్యం బన్నదురాసదంబని సుధీసంతానముల్ మెచ్చ దు
ర్భేద్యం బియ్యదియంచుఁ గాకవులు నార్తింజెందఁగాఁ బోలదే?

—: శంకరాచార్య దిగ్విజయము :—

ఇట్లే నాత్మస్వరూపుఁడ నను నర్థముగల శ్లోకము లతఁడు హస్తగతామలకమువలె నాచార్యున కర్పించుటయు నదిమొదలుకొని హస్తామలకుఁడని యందఱు ననఁగడఁగిరి. ఉపదేశము లేకుండనే యుత్తమతత్త్వవేత్త యయిన యయ్యుర్వీసురకుమారు నుత్తమాంగమును శంకరాచార్యుఁడు స్వహస్తమున సంస్పృశించెను. అట్లు హస్తమస్తకసంయోగమున హస్తామలకు నాత్మశిష్యుం జేసికొని ఋష్యశృంగమున కరిగెను. శారదం బ్రతిష్ఠించెను. సకలోపచారములను సల్పెను. అయ్యంబ యాత్మార్చకుల యభీష్టముల నెఱవేర్చుచు నం దధివసించెను. అట్లు శారదం బ్రతిష్ఠించి సమర్చించుచు నాచార్యుఁ డచ్చోట నలరుచుండుటయుఁ బలువురు బ్రహ్మసూత్రభాష్యాదులు పఠించిరి. అనేకులు వచ్చి యాకర్ణించుచుండిరి. అత్తఱి గిరియను ధరణీసురుఁడు పరిచర్యాపరాయణుఁడై పాఠము చదువుచుండువాఁడు. పాదములు బాగుగాఁ బిసికెడివాఁడు. అందఱికన్న మున్న లేచి యవగాహ మాచరించి యాచార్యున కాసనాదిక మమర్చెడివాఁడు. శాటీలను జక్కఁగా నుతికెడివాఁడు. అందువలన నాచార్యున కతనియం దత్యనుగ్రహ మేర్పడియెను. అందఱను నొకకంటను నాతని నొక్కని నొకకంటను జూచుచుండెను. ఇట్లుండ నొకనాఁడు తుంగభద్రకరిగి తొందరగా రాకుండుటకుఁ దక్కటి శిష్యు లొక్కొక్కరు భాష్యపాఠమునకుఁ బఱతెంచిరి. శాంతిపాఠమునకు సంసిద్ధులైరి. గురువర్యుఁడు గిరి యరుదెంచువఱకు పరీక్షింపుఁడని నియమించుటయు సిద్ధమున్న మాకుఁ జెప్పిపంపక మందమతికొఱకై యెందు కిట్లు ప్రతీక్షించుటయని యించుక సూచించిరి. తత్క్షణము తద్గర్వభంగ మొనరింప నెల్లవిద్యల హృదయద్వారమునన గిరికి గురుం డనుగ్రహించెను. అన్నివిద్యల నవగాహన చేసి యరనిమిషమునకే యతఁ డరుదెంచి తోటకవృత్తములతో యతిపతిని స్తుతియించెను. అయ్యవి

శ్లో. భగవ! న్నుదధౌ మృతిజన్మజలే సుఖదుఃఖఝషే పతితం, వ్యథితం
కృపయా శరణాగత ముద్ధర మాం. మనుశా ధ్యుపపన్న మనన్యగతిం.

మొదలైనవి. భక్తిపారవశ్యమున నతని నోటినుండి తోటకవృత్తము లిట్లు తొరలుటయుఁ నాఁడుగోలెఁ దోటకాచార్యుఁడని స్తుతికెక్కెను. పరివ్రాజకసార్వభౌముఁ డిట్లు బ్రహ్మవిద్యాప్రచారము చేయుచు శిష్యప్రశిష్యులచే సేవ్యమానుఁడై యుండునెడ సురేశ్వరాచార్యుఁడు శారీరకభాష్యముపై వృత్తి వ్రాయుటకు సంకల్పించెను. ఆచార్యు ననుజ్ఞ యడిగెను.

ఆయన యస్మదీయబ్రహ్మసూత్రభాష్యముపై వార్తికము వ్రాయుమని వాక్రుచ్చెను. అతఁ డందుల కంగీకరించి యవల నరుగుడుఁ జిత్సుఖుఁడు మొదలుగాఁగల శిష్యులుకొందఱు పద్మపాదుతో బాగుగా యోజించి యందఱు నాచార్యు నంతికమున కరిగి దేవా! సురేశ్వరుఁడు కర్మబ్రహ్మవాది. ఇతఁడు తీసికొనిన సన్యాసముకూడ నీరల బలాత్కారముచేతఁగాని బుద్ధిపూర్వకము గాదు. అందువలన నానందగిరిచేతఁగాని హస్తామలకునిచేతఁగాని పద్మపాదునిచేతఁగాని విలిఖింపింపుఁడని విన్నవించుటయుఁ గురూత్తముఁడు సురేశ్వరుఁడే సకలశాస్త్రపారంగతుఁడును జగద్విఖ్యాతసమజ్ఞుఁడును గాని తక్కుంగలవారు తాదృశులు కారని వక్కాణించెను. అయ్యది సహింపలేక

యంతేవాసు లందఱును బద్మపాదుఁడు బ్రహ్మచర్యాశ్రమమునుండియే పరివ్రాజకత ధరించి యఖిలజగజ్జేగీయమానుఁడై యలరుచున్నాఁడు కావున భవదీప్సితమైన భాష్యముమీఁది నిబంధనము వ్రాయుటకుఁ బనికివచ్చునని మనవిచేసిరి. పద్మపాదుఁడును భాష్యముపై నొక నిబంధనము వ్రాయవచ్చునుగాని వార్త్తికము వ్రాయ వలనుపడదనియుం సురేశ్వరుఁ డందులకుఁ బురాకృతప్రతిజ్ఞుఁడనియుం శంకరుఁడు సమాధానపఱచెను. ఇట్లు వారిని సమాధానపెట్టి త్వద్గృహస్థధర్మమునుబట్టి తక్కుశిష్యులు తలఁచుచుండిరి కావున వార్త్తికము వ్రాయక యెల్లరమును నెలమిఁజెందునట్లు స్వతంత్రించియే యొక గ్రంథము వ్రాయుమని సర్వజ్ఞుఁడు శాసించి సూత్రభాష్యమునకు వార్త్తికము లేకపోయెంగదా యని సుంత విచారపడియెను. విశ్వరూపుఁ డంత వేవేగ నైష్కర్మ్యసిద్ధియను నొక గ్రంథము వ్రాసి యాచార్యులను నంతేవాసులను హర్షపెట్టి గుర్వాజ్ఞానుసారము వార్త్తికము వ్రాయ వలనుపడనందులకు వందురుచు నంతరాయకారులగు నన్యు లెవరు వ్రాసినను నద్దానికి క్షమపైఁ బ్రచారము లేకపోవుఁగాకయని శపించెను. పదపడి భగవానుఁడు సురేశ్వరు నూఱార్చి తైత్తిరీయకాణ్వోపనిషత్తులకుఁ దాను జేసియున్న భాష్యముపై వార్త్తికము వ్రాయుమని వచియించెను. అంతఁ గొంతవడికిఁ బద్మపాదుఁడు తీర్థయాత్రకనుజ్ఞ వేఁడుటయు గురుఁడు గురుసాన్నిధ్యమువలని సుఖములును బరదేశపర్యటనములోని పరిశ్రమములును బథికుల కుండవలసిన పోసటయుఁ బ్రస్తావించి యెట్టకేల కిష్టపడియెను. ఆయన నటులంపి గురుఁడు సురేశ్వరాదులతో శృంగగిరిని సుఖముండుచు నొక కొంత కాలమునకు యోగబలమున మాతరీతి మది నెఱింగి యాకాశగమనంబున నామె యంతికమున కరిగెను. అవలోకించి యభివాద మాచరించెను.

ఆయమ జరాజర్జరితశరీర మింక భరింపఁజాలఁగావున శాస్త్రోక్తవిధమున సంస్కార మొనరించి పుణ్యలోకమునకుఁ బుచ్చుమని యుచ్చరించుటయుం

శ్లో. అయం దానకాల, స్త్వహం దానపాత్రం,
భవానేవ దాతా, త్వదన్యం న యాచే
భవద్భక్తిమేవ స్థిరాం దేహి మహ్యం,
కృపాశీల! శంభో! కృతార్థోస్మి తస్మాత్.

మొదలగు పదునాలుగు భుజంగప్రయాతములఁ బశుపతిని స్తుతించెను. అనుగ్రహించి యభవుఁ డావిడం దోడ్కొనిరా దూతలఁ బంపించెను. వారి శూలములు వారి పినాకములు వారి యాకారములు దవుదవులనే యవలోకించి యార్యాంబ యళుకుఁజెందెను. వీరితోడ వెళ్ళననెను. శంకరుం డపుడు శివదూతల నవల కనిపి

శ్లో. భుజగాధిపభోగతల్పభాజం కమలాంకస్థలకల్పితాంఘ్రిపద్మం
అభివీజిత మాదరేణ నీలావసుధాభ్యాం చలమానచామరాభ్యాం.

మున్నగు మూఁడుశ్లోకములతో మురహరుని బరిస్తుతించెను. తన్నిర్దిష్టలక్షణలక్షితుండగు దనుజాంతకు మనంబున నిలిపి జనని శరీరము విడిచెను. వెంటనే విష్ణుదూతలు వచ్చేసి విమానముపై నామెను వైకుంఠమునకుఁ గొంపోయిరి. తరువాతఁ దద్యతీంద్రుఁడు తల్లికి దహనకర్మ చేయుటకుఁ దగు తోడ్పాటుగా దాయాదులఁ బిలుచుటయుం సన్యాసివైన నీకీ

చరమకర్మాధికార మెక్కడిదని యాక్షేపించుచుఁ దగుసాహాయ్యము చేయకుండుటయే కాక తుదకు దహనమునకు దహనముగూడఁ బుట్టనీయకపోయిరి. భగవత్పాదుఁ డంత మాత కుడిభుజమున మథించి యందుత్పన్నమగు నగ్నితో నాత్మగృహోపకంఠముననే తచ్ఛరీరమును దహించి దాయాదుల శపించెను. తచ్ఛాపముననే తత్రత్యుల కిప్పటికిని వేదపఠనముగాని యతిభిక్షగాని లేదు. తక్కటివాని కేమిగాని శ్మశానములుగూడ స్వగృహప్రాంతకములనే సల్పుదురఁట. ఇంతకన్నఁ గష్ట మింక నేమియుండును? మహాత్ములయెడలఁ జేసిన మనఃపూర్వకాపరాధ మెవరికి హితమొనరించును? ఎప్పటికిని శాంతుఁడుకదాయని సంతాపముఁ గలిగింపఁగూడదు. శాంతచిత్తుఁడును సంతాపవశమున నక్రోధుఁడగును. చందనద్రుమము చల్లనిదైనను మథించినపుడు మండకమానదు. సన్యాసియైన శంకరాచార్యుఁ డంబ కశాస్త్రీయమైన చరమకర్మ మెట్లుజరిపెనని సందేహింపఁ దగదు. విచారించుచో నార్యు లాచరించు కృత్య మశాస్త్రీయమైనను

శ్లో. ధర్మవ్యతిక్రమో దృష్ట ఈశ్వరాణాంచ సాహసం
తేజీయసాం న దోషాయ వహ్నే స్సర్వభుజో యథా.

అది శాస్త్రము ననుసరించి నింద్యము కానేరదు. పరశురాముఁడు జరిపిన మాతృవధ నింద్యము కాకుండుటే మనకుఁ బ్రమాణము. అట్లు లాచార్యుఁ డార్యాంబ యంత్యకర్మ నిర్వర్తించి కొమ్మటి దుర్జననిబర్హణార్థము బయలుదేఱఁదలఁచి బాసటగాఁ బద్మపాదు రాక ప్రతీక్షించుచుఁ గాంచ్యగ్రహారమునఁ గాలక్షేపము చేయుచుండెను. పద్మపాదుఁ డుత్తరదేశస్థ తీర్థములన్నియు సేవించి దక్షిణదేశమునకుఁ దరలెను. కాంచీ కాళహస్తి చిదంబరాది దివ్యస్థలముల సేవతాదర్శనాదికము తీర్చుకొని కావేరీస్నానముం గావించి సేతుస్నానము సేయఁబోవుచు మార్గమధ్యమున దటస్థమగు మాతులగృహమునకుఁ జనియెను. బహుకాలప్రాప్త బంధుదర్శనమునకుఁ బరస్పరము ప్రహృష్టాంతరంగులైరి. ఒకరి నొకరు రోదాప్చుకొనిరి. అన్యోన్యాశ్రమముల సగ్గించుకొనిరి. మామ యల్లుని గొన్నిదినములు తనయింటనుండిపొమ్మని కోరుకొనియెను. అల్లుఁడు మామకు గృహస్థాశ్రమోచితధర్మములు కొన్ని బోధించి భిక్షదీసికొనెను. అల్లుని హస్తమున ననవరతము నుండు పుస్తకముఁ జూచి మామ యేమిగ్రంథమని ప్రశ్నించెను. భాష్యముమీఁది టీక యని ప్రతివచించుటయు నది యడిగితీసికొని తత్రత్యవిశేషార్థములు పఠించి భాగినేయు ప్రతిభకు మోదమును ఖేదమును బొందెను. అతఁడు ప్రభాకరశిష్యుఁడు. అందు గురుమతమును దనమతమును నిరాకరింపఁబడుట కసూయవహించియు నంతరంగమం దణంచుకొని పైకి గ్రంథము కడు బాగుగా నున్నదని సన్నుతించెను. అంత నల్లుఁ డది యెఱుంగక రామేశ్వరయాత్ర చేసివచ్చువఱకు భవద్గృహమునఁ బుస్తకములు పదిలముగా నుంచుఁడని యన్నియు నటఁ బెట్టిపోవుటయు నతని టీకపై ఖండనమువ్రాయుట కలవిగాక తత్ప్రచారము ధరణిపై లేకుండఁ జేయవలెనని తగులఁబెట్టెను. బుద్ధిపూర్వకముగనే తగులఁబెట్టెనని యెవరును నెంచకుండఁ దత్పుస్తకములతోపాటు తనయిల్లును దహనున కర్పించెను. పద్మపాదుఁడు రామేశ్వరమునకుఁ బోయి యచటి కర్తవ్యమును నిర్వర్తించుచుఁ దత్తీర్థసేవనమున జనులకు శ్రద్ధగలుగుటకై మాహాత్మ్యమును శిష్యులకుఁ జెప్పునెడ నొకరు రామేశ శబ్దమునకు సమాసముఁ జెప్పుమనుటయుం

శ్లో. రఘూద్వహ స్తత్పురుషం పరం జగౌ,
శివో బహువ్రీహిసమాస మైరయత్.
రామేశ్వరే నామని కర్మధారయం
పరం సమాహుస్సురేశ్వరాదయః.

రామస్య, ఈశ్వరః (రామునకుఁ బ్రభువు) అని రాముఁడు తత్పురుషను - రామః, ఈశ్వరః యస్య సః (రాముఁ డీశ్వరుఁడుగాఁగలది) అని శివుఁడు బహువ్రీహిని - రామశ్చాసా వీశ్వరశ్చ (ఈయన రాముఁడు నీశ్వరుఁడు) అని సురేశ్వరాదులు కర్మధారయమును జేసిరని నిర్వచించెను. అట్లు తద్యాత్రాపూర్తిం జేసి క్రమ్మఱలి మేనమామయింటికి వచ్చుటయు నతఁడు గృహదాహంబునఁ బుస్తకము నశించుట నివేదించి నిర్వేదపడఁ జొచ్చెను. ఆయన విచారమునుబట్టి యయ్యది నిశ్చయముగాఁ దలంచి పుస్తకము పోయిన బుద్ధియెక్కడికిఁ బోవునని తిరిగి టీకవ్రాయ దొరకొనియెను. మేనయల్లుని బుద్ధిమేధకు మిక్కిలి యసూయపడి మేధావినాశకమగు పదార్థ మేదియో భక్ష్యపదార్థమునఁ గలిపి యతఁడు భుజియింపఁజేసెనని కొందఱందురు. అట్లతికష్టమున నెట్టెట్లో తీర్థయాత్ర ముగించుకొని యాచార్యదర్శనమున కరుదెంచుటయు నాయన యమ్త్రయపరకర్మ మంతయు నివర్తించి కేరళదేశమునఁ గీర్తిమానుఁడై యుండెను. అనఁటి కరిగి యమ్మత్రహోత్మున్ గలసికొని యుభయులుం గొంతవడి పరస్పరప్రేమభాషణములు భాషించుకొనిరి. పద్మపాదుఁడు మాతులకృత పుస్తకదాహాదికము విన్నవించి బుద్ధి యథాపూర్వము ప్రసరింపకుండుటకుఁ బరితపించెను. ఆచార్యుఁ డూరడించి తత్కృత టీకలోఁ దా మున్ను వినియున్న పంచపాది పఠియించుటయుఁ బద్మపాదుఁడు పరమానందభరితుఁడై యంతవఱకు వ్రాసికొని ప్రచారమునకుఁ దేఁగలిగెను. అట్లు భక్తిప్రపత్తులతోఁ బరివేష్టించియుండు పద్మపాద హస్తామలక సమిత్పాణి చిద్విలాస జ్ఞానకంద విష్ణుగుప్త శుద్ధకీర్తి భానుమరీచి కృష్ణదర్శన బుద్ధివృద్ధి విరించిపాద శుద్ధాంతానంద గిరిప్రముఖ శిష్యసహస్రముతో శ్రీశంకరభగవత్పాదులు సుధన్వభూపతి ధనుష్పాణియై సహాయముగా దిగ్విజయార్థము ప్రయాణభేరి వేయించెను. మధ్యార్జున రామేశ్వర సుబ్రహ్మణ్య గణేశాది క్షేత్రములను బాండ్యచోళాది దేశములను బరిభ్రమించి శాక్తమతమును సవరించియు సారస్వతమును దూరీకరించియు వామాచారము వస్నెమాపియు శైవమతమును జక్కఁడిచియు లింగధారిమతమును భంగపఱచియు షడ్విధవైష్ణవమతములను జక్కఁబెట్టియు జతుర్ముఖమతమును సమయించియు నగ్నిమతము నడఁగించియు రవిమతమును రూపాడియుఁ గణేశమతమును సంగఁ గలిపియుఁ గడకుఁ గాంచీనగరమును గట్టించెను. ఎచట నీశ్వరుఁ డాత్మీయపృథివీమూర్తిచే నావిర్భూతుఁడై యంబరేశుండునా లింగరూపమునఁ బ్రసిద్ధివడసియుండెనో యచటనే కాంచీనగరనిర్మాణము గావింపఁబడియెను.

అంబరేశు నాశ్రయించి శివకాంచియును వరదరాజు నాశ్రయించి విష్ణుకాంచియుఁ బరవిద్యాచరణానుసారియగు దేవాలయంబును నిర్మింపించి తత్సేవార్థము పరమభక్తులగు బ్రాహ్మణాదుల సంపాదించి వారిని సర్వవేదాంతతాత్పర్యనిష్ఠులగు శుద్ధాద్వైతుల నొనరించెను. అంత నాంధ్రుల ననుగ్రహించెను. విదర్భకు వెడలెను. కాపాలికమతమును

ఖండింపఁగడఁగెను. శ్మశానభస్మలిప్తాంగుండును కరసంధృత కపాలుండును శూలధారియు నగు క్రకచనామకుఁడగు కాపాలికదేశికుఁడు స్వసమానవేషధారులై చాలమంది వెంటనంటిరా నాచార్యు సన్నిధి కరుదెంచి స్వమతమును సంస్తుతించుచు నీ వేల దీనిఁ బ్రవేశింపవని ధార్ష్ట్యముఁ జేయుటయు వీఁ డెవఁడో కాపురుషుఁడని సుధన్వుఁడు నిజభటులచే నెట్టించెను. అంత వాఁ డాగ్రహోదగ్రుఁడై గండ్రగొడ్డలిం గైకొని మీ తలకాయలు తీయకున్న నేను క్రకచుండనే కానని సాట్టహాసంబుగా మీఁదికిఁ గవయుండుఁ గాపాలికులనేకు లుద్యతాయుధులై యురుకులు వెట్టిరి. బ్రాహ్మణులు భయపడిరి. సుధన్వుఁడు ధనుర్బాణకవచతూణీరధరుండై రథమెక్కి యవ్వారలపై శరవర్షము గురిసెను. శంకరాచార్యుఁ డిట్టు కాపాలికుల నందఱను సుధన్వరాజసాహాయ్యమున నిర్జించి స్వమతముఁ గలుపుకొనెను. ఇప్పటివలెనే యప్పుడును ననేకదుర్మతములు ప్రబలియుండెను. స్త్రీపురుష భేదము తప్ప జాతిభేద మేలయనియు నిది నాభార్య, యది నీభార్య యను భేదము లేక యందఱ నందఱుం బొందవచ్చుననియుఁ దత్సంభోగభవానందమే బ్రహ్మానందమనియు నానందముకొఱకుఁ జర్మముచేఁ జర్మసంయోగమొనర్చు జీవుఁ డేమియనర్థము వొందుననియుఁ దృప్తియే జీవునకు మోక్షమనియుం దుర్వాదములతో వేలమంది యెదిరించిరి. సంభోగమనునది స్త్రీపురుషు లాడుకొను నాటగాని వేఱొండు కాదను బుద్ధిమంతు లిప్పుడును గొన్ని దేశముల నుండుట మన మెఱుఁగుదుము. అవ్విధంబున నెదిరించు చార్వాక క్షపణక జైన మల్లారి విష్వక్సేన మన్మథ కుబేరేంద్ర యమ వాయు వరుణ శూన్య వారాహ సాంఖ్య గుణ కాని లౌకిక శేష చంద్ర పితృ మతంబుల ఖండించి యందఱను నద్వైతులఁ గావించుచుఁ గ్రమముగాఁ గూపారతీరస్థమగు గోకర్ణమున కేగెను. అచట నీలకంఠుఁడను నొక మహాపండితుండు గలండు. ఆయన, అథాతో బ్రహ్మజిజ్ఞాసేత్యాదులకు శివపరముగా భాష్యము వ్రాసియున్న మహానుభావుఁడు. హఠవత్తున నాచార్యుఁడు. ఆట్టివిద్వద్వర్యునితో నహోరాత్రములు వాదించి యంత్యమున నాత్మవశుం జేసికొనియెను. అట్లనేక దేశములు దిరిగి యనేకమతములు ఖండించి యాత్మవశులఁ జేసికొనుచు నుజ్జయనీ పురంబున వాజ్జవెట్టెను.

అట నఖండపండితుండొకం డుండుట యాలకించి పద్మపాదుం బంపి పిలిపించుకొని హోరాహోరిం బోరి పిదప కమ్మహాత్ముఁ గూడ జయించెను. పదంపడి బాహ్లికదేశముపైఁ బడి యచటి యర్వాతుల యభిమాన మడంచి భరత శూరసేన కురు పాంచాలాది బహుదేశములు పర్యటించె. తత్రత్య విమతులఁ దన యధీనము చేసికొనియెను. క్రమముగాఁ గామరూపదేశమునఁ గాలువెట్టెను. అచటి శాక్తభాష్యకర్తయగు నభినవగుప్తు ననాయాసంబున గెలుచుటయు జయింపఁబడియు స్వాభిమానము వీడలేక సంతపించుచు నపవాదభీతి నంతేవాసివలె నాచార్యు ననువర్తించెను. అబ్బంగి నఖిలవిషయంబులను గ్రమ్మఱి యఖిలమతములను ఖండించి ద్వైతవార్తానివృత్తిపూర్వకముగా నద్వైతమును వ్యాపింపఁజేసెను. ఇట్లు సర్వదిగ్విజయప్రవృద్ధమానయశంబున శంకరాచార్యులు జాహ్నవీతీరంబున సంచరించుచుండుటయుఁ గృత్రిమశిష్యుఁడై కూడియుండు నభినవగుప్తుఁ డభిచారకర్మమున నార్యపాదున కధికబాధ యాపాదింపఁజేసెను. భగందరము ప్రాప్తించెను. మందులకు మాఱుమసలెను. వైద్యులు వదలుకొనిరి. శిష్యులు చింతి

ల్చిరి. ఆచార్యుఁ డాశవదలెను. పద్మపాదుఁడు ప్రతిఘటించెను. ప్రయోగమును మర లించెను. శత్రువును సంహరించెను. రోగమును రూపుమాపెను. భగవత్పాదు లట్లు భగందరమునుండి పరిరక్షింపఁబడి భాగీరథీతీరమునఁ బ్రవర్తిలుచుండుటయు గగనపథమునుండి గౌడపాదుఁ డేతెంచెను. శంకరుఁడు సాష్టాంగపడియెను. పరమగురుని బ్రస్తుతించెను. ప్రశిష్య ప్రజ్ఞ కతఁడు పరమానందపడెను. ఉభయులకును గొంతవడి యుత్తరప్రత్యుత్తరములు నడచెను. ప్రశిష్యు నాశీర్వదించి పయనమయ్యెను. అంత నాచార్యుఁ డను నంతేవాసులకును గాశ్మీరదేశమునఁ గళికద్వారచతుష్టయమై కమలాసనకాంతా నిశాంతము క్రాలెడినిలయఁ దన్మధ్యమున సర్వజ్ఞపీఠము తనరెడినదియు నందు సర్వజ్ఞుఁడే యధిష్ఠింపవలెఁగాని యన్యుల కలవికాదనియుఁ బ్రాచ్యులు ప్రాగ్ద్వారమునను బాశ్చాత్యులు పశ్చిమద్వారమునను నుదీచ్యు లుత్తరద్వారమునను బ్రవేశింపఁగలిగిరి కాని దాక్షిణాత్యులలో నొక్కఁ డెవ్వఁడును వీక్షింపఁబడమిని దక్షిణద్వారమునఁ దలుపు తెఱవఁబడదనియు జనశ్రుతి వినఁబడుటయు దాక్షిణాత్యుఁడగు తద్యతీశ్వరుఁడు తక్షణమ తరలి తద్దేశమున కరిగెను. వేదాంతవనసంచారియు సన్న్యాసదంష్ట్రాయుధమును నగు దుర్వాదిఘటాపంచాననము తోతెంచుచున్నది, దూరమేగుఁడని దూతలు మున్నేగిరి. ద్వైతప్రతిపాదకశాస్త్రకాననములఁ దగులఁబెట్టుటకుఁగా దాక్షిణాత్యదహనుఁడు దక్షిణద్వారమునఁ దారసిల్లెను. చార్వాకనైయాయికాది శత్రువులు సమీపించి యిచట నీకేమిపనియని యెదిరించిరి. మే మిందుండుట ప్రవేష్టుకాములఁ బరీక్షించుటకేయని పలికిరి. ఒండొరులకు వివాద ముద్భవించెను. యుక్తిప్రయుక్తులు వ్యక్తపఱచిరి. పరస్పరపాండిత్యములు ప్రదర్శించిరి. బహుశాస్త్రములఁ బ్రశ్నించిరి. భగవత్పాదుల చేయి పైదయ్యెను. ఆచార్యుల నర్చించిరి. తలుపులు తెఱచిరి. మార్గ మిచ్చిరి. పద్మపాదు చేయూఁతగొని శంకరుఁడు సర్వజ్ఞపీఠ మెక్కఁబోయెను. భారతి తారాపథమున నిలిచి ప్రశ్నించెను. శంకరా! నీవు సర్వజ్ఞుఁడవనుట సత్యము. కాకున్న విరించ్యవతారమైన విశ్వరూపుఁడు నీకేల శిష్యుఁడగును? ఇందు సందేహము లేదు. కాని కల దింకొకటి. ఈపీఠ మెక్కుట కదియొకటే హేతువు కాదు. పరిశుద్ధతకుఁ బ్రాముఖ్య మున్నది. అయ్యది నీవద్ద నున్నదా లేదా యనునదియే యధునాతనసందేహము. క్షణ మందుము. సాహసింపకుము. యతిధర్మనిష్ఠుండవయ్యు నంగనాసంగమసుఖ మనుభవించి యనంగకళారహస్యమున నతిప్రవీణుఁడవైతివి. అట్టినీ కిట్టిపీఠ మెక్కుట కెట్టియధికార ముండెడు? అని యిట్లు ప్రశ్నించిన నాచార్యుఁ డిట్లనెను. అంబా! అందు సందేహింపకుము. జన్మించినది మొదలీశరీరమున నేను బాపమొనరించియుండను. గాత్రాంతర మాశ్రయించి కావించిన కార్యములకుఁ గళవళ మందకుము. అని యీ ప్రకారమున నాయమ ననుత్తరఁ జేసి యాచార్యుఁడు సర్వజ్ఞపీఠము సమధిష్ఠించెను. సభ్యులు సంతసించిరి. అట్లు సర్వజ్ఞపీఠము సమధిష్ఠించి శృంగగిర్యాది శ్రేష్ఠతమాశ్రమముల శిష్యులగు సురేశ్వరాదుల సుస్థితులంగావించి బదరికాశ్రమమునకుఁ బయనమయ్యెను. ప్రవేశించెను. కొంచిత్కాల మందుండి కేదారమునకుఁ జోదలఁచెను. అచ్చట శీతబాధ యగ్గలమగుట శిష్యసౌకర్యార్థ ముష్ణోదక ముద్భవింపఁ జేసెను. ఇప్పటికిని దప్తకుండంబునా నది కద్దయుం బ్రసిద్ధమై తనరారెడిని. ద్వాత్రింశద్వత్సరములలోఁ దన్మహాత్ముఁ డిన్నిపనులొనరించి యశఃకాయ మవనిపై నాచంద్రార్కమలర శివపదంబును జేరఁగలిగెను.

అభినవసరస్వతి

సంపాదకుడు - నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది రెండుమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములను విమర్శనము లును వ్యాసములును ప్రకటింపబడును. చందా సం॥ 1 కి రు 3-0-0

ఈ కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు.

1	విరూపాక్షపీఠగురుపరంపర	...	0	2	0
2	నీతిగీతలు (సుమతిశతకము, దానిశ్లోకములు)	...	0	2	0
3	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
4	కరణీకోద్ధారిణి [ప్రాచీనప్రబంధము]	...	0	4	0
5	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
6	విగ్రహారాధన ఖండనఖండనము	...	0	4	0
7	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
8	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము	...	0	10	0
9	సూతసంహిత (ఆంధ్రము)	...	2	0	0
10	భారతీయప్రబోధము (పిడుపాటి చిదంబరశాస్త్రి)		0	4	0
11	ధర్మనిర్ణయము	...	0	4	0
12	అస్పృశ్యతానివారణఖండనము(మల్లాదిరామకృష్ణచయనులుగారు)		0	8	0
13	స్కాందమహాపురాణాంతర్గత నాగరఖండము (౧ సంపుటము)		1	0	0
14	డిటో నాగరఖండము (౨ సంపుటము)		1	8	0
15	డిటో నాగరఖండము (౩ సంపుటము)		1	8	0
16	డిటో నాగరఖండము (౪ సంపుటము)		1	8	0
17	కల్లాటివీరచరిత్ర		0	12	0
18	భాగవతరహస్యములు		0	4	0
19	సోమేశ్వరశతకము		0	2	0
20	జాతకచర్య (స్వకీయచరిత్ర)		1	8	0
21	వధూకాంబరీవిడంబనము		0	4	0

అభినవసరస్వతీ కార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్లపోస్టు,
గుంటూరు జిల్లా.

సహాయులు

౧ మెదక్ కిషన్ రావు దేశముఖుగారు, నల్లపల్లి.
౨ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౩ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణము, దుగ్గిరాల.
౪ తిరుమలనల్లాన్ చక్రవర్తివరదాచార్యుల అయ్యవార్లంగారు, కాశాపురము.
౫ రాయచూరి బండేరావుగారు, అయినాపురము.
౬ రాజా మంత్రిప్రెగడ రాఘవరావుగారు - లింగగిరి.
౭ చిక్కరాజు మట్టపల్లిరావుగారు - చెలకుర్తి.
౮ నాదరగుల్ సంగమేశ్వరరావు దే॥ గారు శ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి సంస్థానపు ఏజంటు.
౯ అద్దంకి ... తిరువేంగడతాత దేశికాచార్యులయ్యవార్లంగారు. తక్కెళ్ళపాడు.
౧౦ మియ్యాపురం రామకృష్ణారావుగారు, కొల్లాపురం.
౧౧ మల్లాది నరసింహమూర్తిగారు, ప్లీడరు, గురజాల.
౧౨ కురికాల వెంకటేశ్వరరావు దేశముఖుగారు, పులిగెళ్ళ.
౧౩ రాజా మంత్రిప్రగడ వెంకటహనుమంతరావుగారు, లింగగిరి.
౧౪ జింకా వెంకటసుబ్బారావుగారు, వకీలు, గురజాల.
౧౫ వద్దిరాజు సత్యనారాయణరావు దేశపాండ్యాగారు, మేడిపల్లి.
౧౬ గొట్టిపర్తి సుబ్బారావుగారు, వకీలు, సింగరేణికాలరీసు.
౧౭ మారేపల్లి వెంకటకిషన్ రావు, మాధవరావు దేశముఖుగార్లు కాకర్లపల్లి.
౧౮ దంటు లక్ష్మీనరసింహముగారు - సుద్దపల్లి.
౧౯ మద్దూరి సాంబయ్యగారు - పొగాకుకంపెని - పరుచూరు.
౨౦ ముద్దు చంద్రయ్య, మారేపల్లి మారుతిరావు దేశముఖుగార్లు కొత్తపల్లి.
౨౧ పెసర వెంకటరెడ్డి దేశముఖుగారు, ఎల్లారెడ్డిపల్లె.
౨౨ గడ్డం వెంకటనరసింహారెడ్డి దేశముఖుగారు, చెఱుకుపల్లి.
౨౩ చావలి అవధానులుగారు, బట్టలఫ్యాక్టరీ మేనేజరు, సికిందాబాదు.
౨౪ మల్లెల శ్రీరామమూర్తిగారు, బెజవాడ.